RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :352 శనివారం , ఏప్రిల్ 18 , 2026, పేజీలు -20 వెల :5/-

## 30 లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంతంరి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాల పై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ - మిగతా2లో



## మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం - మిగతా2లో

## శాస్త్రిపురం పై ఓవర్ ప్రారంభం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక అడుగుపడింది. నగరంలో మరో ఆర్వోబీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ఫ్లై ఓవర్ జీహెచ్ఎంసీ నిర్మించింది. జీహెచ్ఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. - మిగతా2లో

## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్‌విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. - మిగతా2లో



## తేజస్వీ సూర్య మాటల్లో తప్పేముంది

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ విభజన పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు ఎందుకు తప్పు బడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు.రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు. - మిగతా2లో



## సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించుకున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది - మిగతా2లో



## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్ములా

తెలంగాణ పత్రిక ప్రతినిధి

దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ పక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. - మిగతా2లో



## కాళేశ్వరం పై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టు పై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు.

- మిగతా2లో



## ఆనాడు కులగణను ఎందుకు వ్యతిరేకించారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పార్లమెంట్ సమావేశాల్లో రాహుల్ గాంధీ వ్యాఖ్యల పై జార్ఖండ్ బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబె విమర్శలు గుప్పించారు. కులగణనను కాంగ్రెస్ గతంలో వ్యతిరేకించిందన్నారు. కులాల ఆధారంగా జనగణన దేశాన్ని విభజిస్తుందని నాడు హస్తం పార్టీ వాదించిందన్నారు.తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, - మిగతా2లో



## దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పార్లమెంట్‌లో లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చ తీవ్రరూపం దాల్చింది. జనాభా ఆధారంగా సీట్ల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ పక్రియకు సంబంధించి చొరవ తీసుకుంటోంది. అయితే - మిగతా2లో



# శాస్త్రిపురం ఫ్లై ఓవర్ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక అడుగుపడింది. నగరంలో మరో ఆర్వోబీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ఫ్లై ఓవర్ జీహెచ్ఎంసీ నిర్మించింది. జీహెచ్ఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. శాస్త్రిపురం ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్ దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం అయింది. ఉద్దమ్‌గడ్డ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఏర్పడే ట్రాఫిక్ జామ్‌కు చెక్ పడనుంది. ప్రయాణ సమయం కూడా చాలా వరకు తగ్గనుంది. ఈ ఫ్లై ఓవర్ ద్వారా మైలార్‌దేవ్‌పల్లి, వట్టెపల్లి, ఫలక్‌నుమా, ఆర్టీసీ బస్ డిపో ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడింది.

## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు లోక్‌సభ స్పీకర్‌ను ఒప్పించాలని ఆయన కోరారు. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. ఎంపీపై చర్యలు తీసుకోవాలని డీజీపీ శివధర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై చర్చలో ఎంపీ తేజస్వి సూర్య పాల్గొన్నారు.

## తేజస్వీ సూర్య మాటల్లో తప్పేముంది

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు ఎందుకు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు. 2009లో కాంగ్రెస్ తెలంగాణ ఏర్పాటుకు సహకరించి మళ్లీ వెన్నక్కి తగ్గారని.. దీని గురించే తేజస్వి సూర్య మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియాగాంధీని బలిదేవత అన్నారన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. అలాంటి రేవంత్ కుఏబినేట్‌లో ఉన్న పొన్నం తదితరులు గతాన్ని మరిచి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో రణభేరి కార్యక్రమానికి రేవంత్ రెడ్డి తుపాకీ పట్టుకొని వెళ్లారని కేంద్ర మంత్రి తెలిపారు. 1400 మంది బలిదానాలకు హత్యలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఒక్క ఓటు, రెండు రాష్ట్రాలు అనే నినాదానికి కట్టుబడి, రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చింది బీజేపీ అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కావాలని అడ్డుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.

## దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

-మొదటిపేజీ తరువాయి

శుక్రవారం రెండో రోజు కూడా డీలిమిటేషన్ బిల్లుపై చర్చ కొనసాగింది. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నారని, వారి మాటలకు విరుద్ధంగా డీలిమిటేషన్ బిల్లు రూపొందించారని ఆయన విమర్శించారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా మరింత నష్టపోతాయని శశిథరూర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం మంచిదేనని, అయితే దీని అమలకు 2011 జనాభా లెక్కలకు, నియోజకవర్గాల పునర్విభజన పక్రియకు ముడిపెట్టడారని ఆయన విమర్శించారు. ఒకేసారి 816 మంది సభ్యులకు సీట్లు పెంచడం ఆషామాషీ కాదన్నారు. దీంతో ఎన్నో సమస్యలు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు లోక్ సభలో ఈ మూడు బిల్లుల ఓటింగ్ ఉత్కంఠ రేపుతోంది. సాయంత్రం 4 గంటలకు స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ చేపట్టనున్నారు. విపక్షాల్లోని పలు పార్టీలతో ఎన్డీయే నేతలు మంతనాలు చేస్తున్నారు. మరోవైపు ఓటింగ్ వేళ ఇండియా కూటమి వ్యూహరచన చేపట్టింది.

## ఆనాడు కులగణను ఎందుకు వ్యతిరేకించారు

-మొదటిపేజీ తరువాయి

కులాల ఆధారంగా జనగణన దేశాన్ని విభజిస్తుందని నాడు హస్తం పార్టీ వాదించిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, లేకపోయినా కులగణన నిర్వహణ ఎప్పటికీ సాధ్యం కాదని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చెప్పారని ఆయన గుర్తుచేశారు. ఇక ఏప్రిల్ 17 గురించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై విమర్శనాస్త్రాలు సంధించారు నిషికాంత్. 'ఏప్రిల్ 17 గురించి రాహుల్ గొప్పగా చెబుతున్నారు. 1987లో బోఫోర్స్ కుంభకోణం వెలుగు చూసింది ఆ రోజేగా. అదే రోజునే సీతారామ్ కేసరి నుంచి సోనియా గాంధీ పదవి లాక్కున్నారు. 1999లో వాజ్‌పేయీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పడగొట్టింది కూడా ఇదే తారీఖునే. మహిళలకు రిజర్వేషన్లు ఇస్తుంటే రాహుల్ తట్టుకోలేకపోతున్నారు. రాహుల్ ప్రసంగం పీసీ సర్కార్ మ్యాజిక్ షోలా సాగింది. మహిళా బిల్లు గురించి రాహుల్ మాట్లాడలేదు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు' అని నిషికాంత్ దూబె అన్నారు.

# 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

-మొదటిపేజీ తరువాయి

2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంతంరి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ.1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

# మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నిం టినీ నివృతి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే పక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే పక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి' అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం' అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

-మొదటిపేజీ తరువాయి

ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ.. మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు. యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు. బాధితుల పక్షాన హైకోర్టులో కేసు వేసి, న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే తప్ప పోలీసులు కదలలేదని హరీశ్‌రావు తెలిపారు. తూతూ మంత్రంగా ఎండీని అరెస్టు చేయడం, వెంటనే ఆయన బెయిల్ మీద బయటకు వచ్చేలా పరోక్షంగా సహకరించడం చూస్తుంటే.. ప్రభుత్వానికి, కంపెనీ యాజమాన్యానికి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అర్థం అవుతూనే ఉందన్నారు.

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా

-మొదటిపేజీ తరువాయి

అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ అపోహలు సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు. దక్షిణ భారతదేశానికి న్యాయం చెయ్యడమే మోదీ ఫార్ములా. న్యాయమా, అన్యాయమా అనే దానిపై చర్చకు సిద్ధమా? అసదుద్దీన్ హైబ్రిడ్ ఫార్ములా ఇది, రేవంత్ రెడ్డి ఫార్ములా కాదు. మజ్లిస్ పార్టీ మహిళ రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను కలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి లొంగిపోయి పనిచేస్తోంది. 360 మంది తెలంగాణ ఉద్యమకారులను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. తెలంగాణ చివరి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు.

## కాళేశ్వరం పై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్




-సీసీ రోడ్డు పనులు, పరిశుభ్రత, శానిటేషన్ పనితీరును మెరుగుపర్చాలని అధికారుల సూచన
-అదనపు ఓపీ బ్లాక్ ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి
-ఆసుపత్రిలో మెరుగైన సేవలు ప్రజలకు అందించాలి.
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక )

శుక్రవారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష (రామగుండం)గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి,ఆసుపత్రిలోని మెడికల్ ఓపీ, న్యూ బ్లాక్, ఐసీయూ బ్లాక్, ఎమర్జెన్సీ విభాగం, డ్యూటీ డాక్టర్స్ గదులను పరిశీలించి,రోగులకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. శానిటేషన్ పనితీరును మెరుగుపర్చాలని సంబంధిత ఏజెన్సీకి సూచిస్తూ, తక్షణమే తనను కలవాలని ఆదేశించారు. రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బెడ్ స్ట్రెంగ్త్ పెంపు కోసం చర్యలు చేపట్టాలని, మెడిసిన్ విభాగానికి అదనంగా ఒక ఓపీ బ్లాక్ ఏర్పాటు చేయాలని సూచించారు.ల్యాబ్ యంత్రాలు, ఏసీ వంటి పరికరాల్లో ఎలాంటి లోపాలు వచ్చినా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డాక్టర్ లు కృపా బాయి,రాజు,సంబంధిత అధికారులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసరాల ధరలను నియంత్రించాలి: వేల్పుల భాస్కర్ డిమాండ్

సుజాతనగర్, ఏప్రిల్ 17: (తెలంగాణ పత్రిక)

రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను వెంటనే నియంత్రించి, ప్రస్తుతం ఉన్న ధరలను తగ్గించాలని మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షుడు వేల్పుల భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచి నూనె, చింతపండు, కందిపప్పు, కారం, పసుపు, పిండి దినుసులు తదితర అవసర సరుకుల ధరలు నిరంతరం పెరుగుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం నిత్యవసరాల ధరలు మూడు రెట్లు పెరిగి కుటుంబాలపై భారీ భారం మోపుతున్నాయని అన్నారు.ధరల పెరుగుదల కారణంగా కుటుంబ పోషణ కష్టమై అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, కాలం గడుస్తున్న కొద్దీ ధరలు పెరుగుతున్నప్పటికీ ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదని విమర్శించారు. రైతులకు సరైన గిట్టుబాటు ధర దక్కకపోవడం ఒకవైపు, కార్పొరేట్ వ్యాపారులు తమ ఇష్టానుసారం ధరలు నిర్ణయించడం మరోవైపు ప్రజలపై భారమవుతోందని పేర్కొన్నారు.పేద ప్రజల నడ్డి విరిచే విధంగా ధరలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గత ఆరు నెలలలో ధరలు ఎంతగా పెరిగాయో ప్రభుత్వం సమీక్షించుకోవాలని సూచించారు. పెరుగుతున్న ధరల కారణంగా సామాన్య ప్రజలు మూడు పూటల భోజనం కూడా సక్రమంగా చేసుకోలేని పరిస్థితి నెలకొన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ప్రభుత్వాలు స్పందించి నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. అలాగే నిత్యవసర సరుకుల్లో కల్తీకి పాల్పడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని కోరారు. కల్తీ సరుకుల వల్ల ప్రజలు అనేక అనారోగ్య



సమస్యలకు గురవుతున్నారని తెలిపారు.ధరల పెరుగుదల చిన్న సమస్య కాదని, ఇది పెద్ద ఉద్యమంగా మారకముందే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వేల్పుల భాస్కర్ హెచ్చరించారు.

# అక్రమంగా పీడీఎస్ బియ్యం కొనుగోలు - విక్రయాలకు ప్రయత్నం

- విఫలం చేసిన పోలీసులు
- ఇద్దరి వ్యక్తుల అరెస్ట్
- ఆత్మకూరు సిఐ సంతోష్

ఆత్మకూరు, ఏప్రిల్ 17: (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక సీఐ సంతోష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . శుక్రవారం ఉదయం పెట్రోలింగ్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ రవీందర్, కామరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఒక ఆశోక్ లేలాండ్ ట్రాలీని గమనించారు. పోలీసులను చూసి వాహనం పారిపోవడానికి ప్రయత్నించడంతో వెంటనే ఆపి తనిఖీ చేశారు.తనిఖీలో వాహనంలో పెద్ద మొత్తంలో పీడీఎస్ బియ్యం ఉండటాన్ని గుర్తించారు. విచారణలో వారు ఆత్మకూరులో ప్రజల నుంచి కిలోకు రూ.10







చొప్పున బియ్యం కొనుగోలు చేసి, కిలోకు రూ.18కి అక్రమంగా విక్రయించేందుకు తరలిస్తున్నామని ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని సీఐ ఆర్. సంతోష్‌కు తెలియజేయడంతో మధ్యవర్తుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో సుమారు 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం 35 సంచులను (రూ.30 వేల )విలువగల స్వాధీనం చేసుకున్నామని, ఈ ఘటనలో కామరం గ్రామానికి చెందిన సన్నబోయిన రాజేష్, రాదారపు ప్రశాంత్ లను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు.అలాగే బియ్యంతో పాటు వాటిని తరలించడానికి ఉపయోగించిన ఆశోక్ లేలాండ్ ట్రాలీని కూడా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ. తిరుపతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# 3 కిలోమీటర్ల పొడవైన 33 కెవి ఇంటర్ లింక్ లైన్ విజయవంతం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17

రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట సెక్షన్ పరిధిలోని కొత్తపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించే మహత్తర లక్ష్యంతో 3.0 కిలోమీటర్ల పొడవైన 33కేవీ ఇంటర్‌లింక్ లైన్‌ను విజయవంతం అయిందని ఎన్పీడీసియల్ చీఫ్ ఇంజినీర్ (ఆపరేషన్స్-1) బి. అశోక్ తెలిపారు విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో చేపట్టిన ఈ ఇంటర్లీకింగ్ లైన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఆపరేషన్స్) టి. వేణు మాధవ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, వారి సమక్షంలో అత్యంత విజయవంతంగా నిర్వహించబడిందనీ అన్నారు ఈ ఇంటర్‌లింక్ లైన్ ప్రారంభంతో కొత్తపల్లి, శ్రీగాధ, కొల్లమడ్డి, రాజుపేట గ్రామాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఇప్పుడు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని అశోక్ స్పష్టం చేశారు ఏదైనా సాంకేతిక లోపం ఏర్పడినప్పుడు లేదా భారీ వర్షాలు, ఈదురుగాలులు, ఉరుములు మెరుపులు వంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రధాన విద్యుత్ లైన్లలో అంతరాయాలు సంభవించినప్పుడు, ఈ ఇంటర్‌లింక్ లైన్ ద్వారా ప్రత్యామ్నాయ మార్గంలో నిరవధికంగా విద్యుత్ సరఫరా కొనసాగించడం సాధ్యమవుతుందని ఆయన వివరించారు. దీని వలన గ్రామీణ ప్రాంత వినియోగదారులకు కరెంటు అంతరాయాలు గణనీయంగా తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు విద్యుత్ సరఫరాలో నిరంతరత సాధించడం వలన ఈ గ్రామాల రైతులకు వ్యవసాయ విద్యుత్ సకాలంలో అందుతుందని, గృహ వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సేవలు లభిస్తాయని, స్థానిక చిన్న పరిశ్రమలకు వ్యాపారాలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉంటుందని అశోక్ వివరించారు ఈ ఇంటర్‌లింక్ లైన్ ఏర్పాటు వలన విద్యుత్ వ్యవస్థలో రెండు మార్గాల సరఫరా అందుబాటులోకి వచ్చిందని, ఇది ఆధునిక విద్యుత్ పంపిణీ వ్యవస్థకు ఒక మైలురాయి అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలో, అత్యంత నేర్పుతో విజయవంతంగా పూర్తిచేసిన గంభీరావుపేట సెక్షన్ సిబ్బందిని,సంబంధిత ఇంజినీర్లను సీఈ బి అశోక్ ఎస్ఈ టి. వేణు మాధవ్ అభినందించారు. గ్రామీణ ప్రాంత వినియోగదారులకు అంతరాయాలు లేని



నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ విభాగపు అత్యున్నత లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం శ్రమిస్తామని వారు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సర్కిల్ పరిధిలోని ఇతర సబ్‌స్టేషన్లకు కూడా ఇలాంటి ఇంటర్‌లింక్ లైన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఆపరేషన్స్) టి. వేణు మాధవ్ డివిజినల్ ఇంజినీర్ ఎన్. అంజయ్య అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ శ్రీనివాస్ అసిస్టెంట్ ఇంజినీర్లు ఆనంద్ పద్మ తోపాటు గంభీరావుపేట సెక్షన్ సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

-ఎండాకాలం జాగ్రత్తలు తెలియజేయాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 17, తెలంగాణ పత్రిక

ఎండాకాలం నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే జాగ్రత్తలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు.రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.పరిశీలనలో వైద్యురాలు రేణుక, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మేడే, కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

-సిఐటియు పిలుపు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మరియు అన్ని మండలాల్లో జరిగే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం బోయిన్పల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు పక్షాన మేడే కరపత్రం విడుదల చేయడం జరిగింది. మే ,ఒకటో తేదీన బోయిన్పల్లి,మండల కేంద్రంలో జరిగే మేడే,జెండా కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు పక్షాన కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, సిఐటియు నాయకులు కుడుకల గిరిబాబు, మండల కేంద్ర భవన నిర్మాణరంగం అధ్యక్షులు ఎడపల్లి బాబు, బో జ్జ శీను, రెడ్డివేని కనకయ్య, ఎడపల్లి రాజు, బొడ్డు రాజలింగం, బొడ్డు సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు, నర్సరీల పరిశీలన



ఆత్మకూర్ :ఏప్రిల్ 17, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలంలోని కామారం, పెంచికలపేట, హౌజ్ బుజుర్గ్ గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు ,నర్సరీలను హనుమకొండ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను పరిశీలించారు. ప్రతి గ్రామంలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా ఎక్కువ మంది కూలీలు ఉపాధి హామీ పనుల్లో పాల్గొనేలా చూడాలని ఆయన సూచించారు. కూలీలు రోజుకు 307 రూపాయలకు తగ్గకుండా కొలతల ప్రకారం పనిచేయాలని తెలిపారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉదయం 6 గంటలకల్లా పనులు ప్రారంభించి ఎండ పెరగకముందే పూర్తి చేసుకోవాలని సూచించారు. పనిస్థలాల్లో కూలీలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మేట్లతో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎపీఓ రాజిరెడ్డి, ఈసీ రాము, సంబంధిత గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన ప్రేమలత కి సింగరేణి అధికారుల శుభాకాంక్షలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17



కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రేమలత ని సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన అధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి కి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆమె తన పదవీకాలంలో న్యాయ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం మరింత చేరువ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కోటిరెడ్డి ఏజీఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ. భూక్య తావుర్య నాయక్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాల విక్రయాలను ప్రోత్సహించాలి

-మండల విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో నాణ్యమైన వరి సన్న విత్తనాల విక్రయాలను ప్రోత్సహించేందుకు జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం గారు విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు నాణ్యమైన శ్రేష్ఠమైన వరి విత్తనాలను ఉపయోగించడం ఎంతో ముఖ్యమని తెలిపారు అందుకుగాను డీలర్లు రైతులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ ప్రభుత్వం సూచించిన సర్టిఫైడ్ విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు అలాగే నకిలీ విత్తనాల విక్రయాలను పూర్తిగా నివారించాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని హెచ్చరించారు. రైతులకు అవసరమైన విత్తనాలు సమయానికి అందేలా చూడాలని, ధరలు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి సలావుద్దీన్ ఏఈఓ ప్రవీణ్ విత్తన డీలర్లు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడ పాఠశాల ని తనిఖీ చేసిన సర్పంచ్ పోరిక సరిత



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 17:

కోయగూడ గ్రామ పంచాయతీ లోని లంబాడి తండా పాఠశాల లో మధ్యాహ్న భోజనం ని పరిశీలించి, ఉపాధ్యాయలతో పాఠశాల లో వసతుల గురించి తెలుసుకున్నారు, విద్యార్థుల కీ సరైన అట స్థలం లేదు, మెయిన్ రోడ్డు కీ దగ్గర ఉండడం వలన విద్యార్థుల కీ చాలా సమస్య అవుతుందని ప్రధానోపాధ్యాయులు లావణ్య, సుజాత వివరించారు. సర్పంచ్ ఇట్టి విషయం మీద పంచాయతీ రాజ్ మినిస్టర్ సీతక్క ని, కలెక్టర్ ని కలిసి కొత్త పాఠశాల బిల్డింగ్ మంజూరు చేపించాలని, విద్యార్థుల కీ మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరడం జరుగుతుంది అని సర్పంచ్ పోరిక సరిత అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఉపసర్పంచ్ గార గాంధీ, వార్డ్ సభ్యులు నాగవత్ శ్రీకాంత్, ఓజ్జల స్వప్న -శివ, గద్దె జయకృష్ణ, పంచాయతీ కార్యదర్శి పాయం రాజా, ప్రధానోపాధ్యాయులు లావణ్య, సుజాత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రుద్రంపూర్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17



శుక్రవారం రుద్రంపూర్‌లోని ఆర్ సి ఓ ఏ క్లబ్‌లో ఉదయం 11.10 గంటల నుండి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎస్పీ ఎన్. ఆది నారాయణ కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలెం రాజు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడి బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని సూచించారు. జీఎం మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం సమాజ అభివృద్ధికి అవసరమని, ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా ప్రవర్తించడం ద్వారా భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించిన పోలీస్ శాఖ అధికారులను ముఖ్య అతిథులు అభినందించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఎస్పీ ఎన్. ఆది నారాయణ కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలెం రాజు తో పాటు, 2 టౌన్ సీఐ ప్రతాప్ ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ,రుద్రంపూర్ సర్పంచ్ బానోత్ కేస్లీ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లు, పాఠశాల విద్యార్థులు, అప్రెంటిస్‌లు కూడా ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హిమోఫిలియా వ్యాధి గురించి అవగాహన సదస్సులు

భిక్కనూరు ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)





మండలంలోని వైద్యఆరోగ్యశాఖ తరఫున ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో డాక్టర్ యేమిమ ఆధ్వర్యంలో హిమోఫిలియా వ్యాధి గురించి అవగాహన కార్యక్రమాలు, నేషనల్ ప్రోగ్రాం అండ్ క్లైమేట్ చేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్, (ఎన్,పి,సి,సి,హెచ్,హెచ్) భాగంగా వడదెబ్బ నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను ఉపాధి హామీ కూలీలకు అందజేయడం జరిగింది, అదేవిధంగా ఎన్,సి.వి.బి.డి.సి ప్రోగ్రాంలో భాగంగా ఫీవర్ కేసును గుర్తించి, వారికి ఆర్ డి టి టెస్టులు చేయడం ద్వారా మలేరియా,డెంగ్యూ, నిర్ధారించడం ట్రీట్మెంట్ ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇస్తామని ఈ సందర్భంగా తెలిపారు, అనంతరం డాక్టర్ యేమిమ మాట్లాడుతు హిమోపిలియా వ్యాధి గురించి వివరిస్తూ హిమోపిలియా అనేది రక్తం సరిగా గడ్డకట్టని ఒక జన్యుపరమైన వ్యాధి మనకు దెబ్బ తగిలినప్పుడు రక్తం ఆగడానికి "క్లాటింగ్ ప్యాక్టర్స్"అనే ప్రోటీన్లు అవసరం, ఈమె పెళ్లి యా ఉన్నవారిలో ప్యాక్టర్ తక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. ఇందులో రకాలు 1,హిమోపిలియా ఏబిప్యాక్టర్ VIII లోపం, ఇదే ఎక్కువగా కనిపిస్తుంది 80% కేసులు.2, హిమోఫిలియా బిబిప్యాక్టర్ IX లోపం, దీనినే "క్రిస్మస్ వ్యాధి"అని అంటారు.3. హిమోపేలియా సిబిప్యాక్టర్ XI లోపం చాలా అరుదు తీవ్రత తక్కువగా ఉంటుంది. ఈ రకమైన వ్యాధులు వంశపార్యం ఎక్స్ క్రోమోజోమ్ ద్వారా వస్తుంది అందుకే మగవారిలో ఎక్కువ, ఆడవారు క్యారియర్స్ అవుతారు, చాలా అరుదుగా వారికి కూడా ఈ లక్షణాలు ఉంటాయి 30% చేతుల్లో కుటుంబ చరిత్ర ఉండదుబికొత్తగా జన్యువులో మ్యుటేషన్ వల్ల వస్తుంది అని వివరిస్తూ సరైన చికిత్స తీసుకుంటే హిమోఫిలియా ఉన్నవారు కూడా సాధారణ జీవితం గడపవచ్చు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్ గౌడ్,ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది సతీష్, వైద్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిత్యవసరాల ధరలకు రెక్కలు

-నియంత్రించాలి అంటూ ప్రజల ఆవేదన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17






రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు మంచి నూనె, చింతపండు, కందిపప్పు, కారం, పసుపు, పిండి దినుసులు తదితర అవసర సరుకుల ధరలు నిరంతరం పెరుగుతున్నాయి ఈ పరిస్థితుల్లో పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గతంతో పోలిస్తే ప్రస్తుతం నిత్యవసరాల ధరలు మూడు రెట్లు పెరిగి కుటుంబాలపై భారీ భారం మోపుతున్నాయి. ధరల పెరుగుదల కారణంగా కుటుంబ పోషణ కష్టమై అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కాలం గడుస్తున్న కొద్దీ ధరలు పెరుగుతున్నప్పటికీ ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు కార్పొరేట్ వ్యాపారులు తమ ఇష్టానుసారం ధరలు నిర్ణయించడం మరోవైపు ప్రజలపై భారం అవుతుంది. పేద ప్రజల నడ్డి విరిచే విధంగా ధరలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం లేదని గత ఆరు నెలలలో ధరలు ఎంతగా పెరిగాయో ప్రభుత్వం సమీక్షించుకోవాలనీ పెరుగుతున్న ధరల కారణంగా సామాన్య ప్రజలు మూడు పూటల భోజనం కూడా సక్రమంగా చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది వెంటనే ప్రభుత్వాలు నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు అలాగే నిత్యవసర సరుకుల్లో కల్తీకి పాల్పడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి కల్తీ సరుకుల వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ధరల పెరుగుదల చిన్న సమస్య కాదు ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని నిత్యవసర ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

## టిజిఈ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

-ఆర్డీవో శ్రీదేవి కి వినతి పత్రం

చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17



టి జి ఈ,జె ఎ సి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈరోజు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైనారు నాలుగు ప్రధాన డిమాండ్లపై మధ్యాహ్న భోజన విరామ సమయంలో చండూర్ డివిజన్ పరిధిలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ ,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజన్ కార్యాలయం వద్ద నినాదాలతో నిరసన కార్యక్రమం తెలిపినారు జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున ఆర్డీవో శ్రీమతి వి శ్రీదేవి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆర్డిఓ ,ఎండిఓ కార్యాలయాల వద్ద నినాదాలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్రింది ప్రధాన డిమాండ్లపై రెండో పి ఆర్ సి కమిషన్ పొడిగించకుండా కాలయాపన లేకుండా జూన్ లోపు అమలుపర్చాలి. ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు 13 వేల కోట్లు వెంటనే విడుదల చేసి ఏక మొత్తంలో చెల్లించాలి. గత చాలా కాలం నుండి ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న హెల్త్ కార్డులను వెంటనే అమలుపరచాలి. ఓ పి ఎస్ కంట్రిబూషనల్ పెన్షనర్ స్కీమ్ ను రద్దు పరచి ఓ పి ఎస్ ఓల్డ్ పెన్షన్ స్కీంను అమలుపర్చాలి పైన తెలిపిన నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా మిగిలియున్న 64 అంశాలను వెంటనే అమలుపరచాలి. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయ్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు చండూరు యూనిట్ G. లింగయ్య కార్యదర్శి నిఖిల్ ట్రెజరర్ శ్రీకాంత్ ఎంపీడీవోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, మండల రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కు సంబంధించి సంబంధించి రమాకాంత్ శర్మ,పెన్షన్ల సంఘం అధ్యక్షులు గోన సత్యనారాయణరావు, కార్యదర్శి రాజలింగం కోశాధికారి పోలా జగతయ్య పంచాయతీ సంఘం మండల అధ్యక్షులు ఏ కోటి కార్యదర్శి పి ప్రభువర్ధన్ రెడ్డి మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షులు గంటా శ్రీరాములు కార్యదర్శి బోయపర్తి సాయిరాం టి ఎ ఈ ఓ సంగం జిల్లా ఉపాధ్యక్షులు బి నాగార్జున, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీను కుమార్, మన్యం వెంకన్న, రమ్యశ్రీ, మెడికల్ డిపార్ట్మెంట్ నుండి ఎం పద్మ రజిని, తెలంగాణ పంచాయతీ మినిస్ట్రీయల్ సంఘం జిల్లా కార్యదర్శి వి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ని సందర్శిస్తూ... విద్యాలయాన్ని పర్యవేక్షిస్తూ

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక)





వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆస్పత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను పరిశీలించి మరింత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరం









-ప్రజలు నిత్యం సైబర్, రహదారి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి
-ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి
-రహదారుల ప్రమాదాల నివారణకు అవగాహన కీలకం కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రహదారుల భద్రత వారోత్సవాలలో "అరైవ్ అ లైవ్" కార్యక్రమం కింద శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలో చోటుచేసుకున్న రహదారి ప్రమాదాలు, వాటి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. గుడ్ సమారిటన్ విధానం, త్వరలో అమలులోకి రానున్న పీఎం అర్వత్ పథకం గురించి కూడా వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిత్యం సైబర్ మోసాలు రహదారి ప్రమాదాలపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంట్లో ఉన్నప్పుడు సైబర్ మోసాలపై, బయటకు వెళ్లినప్పుడు రహదారి ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసాల్లో డబ్బులు కోల్పోతే తిరిగి సంపాదించుకోవచ్చుగానీ, రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. గత ఏడాది జిల్లాలో 248 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ ఉపయోగించకపోవడం వంటి కారణాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామసభల ద్వారా రహదారి భద్రతపై తీర్మానాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ హైవేలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు వంటి చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా రహదారి భద్రతను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది ప్రమాదాలను తగ్గించే దిశగా కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ "రహదారి ప్రమాదాల నివారణకు అవగాహన అత్యంత ముఖ్యమైనది. 'అరైవ్ అ లైవ్' కార్యక్రమం ద్వారా జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ముఖ్యంగా విద్యార్థులు, యువత ముందుకు వచ్చి సమాజంలో రహదారి భద్రతపై చైతన్యం కల్పించాలి. జిల్లాలో కేటీపీఎస్, బీటీపీఎస్, సింగరేణి వంటి పరిశ్రమల కారణంగా భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే 38 బ్లాక్ స్పాట్లను గుర్తించి, అక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నాము. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు తక్షణ వైద్యసహాయం అందేలా అంబులెన్స్ సేవలను బలోపేతం చేస్తున్నాము. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నాము. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి. రహదారి భద్రతను ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా తమ బాధ్యతగా భావించి సహకరించాలి." జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణలో పోలీస్ శాఖతో పాటు మున్సిపల్, వైద్య, రవాణా తదితర శాఖల సమన్వయం కీలకమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి రోజు సుమారు 500 మందికి పైగా రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్ బెల్ట్ వినియోగించకపోవడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి రహదారి భద్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం రహదారి భద్రతపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే కొంతమందికి డ్రైవింగ్ లైసెన్సులు అందించారు. పూసుకుంట గిరిజన కొండరెడ్డి సమాజానికి చెందిన వారికి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్, పాల్వంచ డిఎస్పి సతీష్, తాసిల్దార్ రామ్ నరేష్ ఎంపీడీవో రవీందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక ,పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17:

రాష్ట్ర జేఏసీ చైర్మన్ జగదీశ్వర్ మరియు ఏలూరి శ్రీనివాస్ రావు పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణలో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ పోలురాజు మరియు కన్వీనర్ ఎం. సంపత్ రావు ల ఆధ్వర్యంలో నాలుగు ప్రధాన డిమాండ్లు మరియు 63 డిమాండ్ల సాధన కొరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం భోజన విరామంలో చేపట్టడం జరిగింది. 4 ప్రధాన డిమాండ్లు జూన్ 2 వరకు 51శాతం ఫిట్మెంట్ తో పీఆర్సీ అమలు చేయాలి,పెండింగ్ బిల్లులను ఏక మొత్తంగా చెల్లించాలి మే 1 నుండి హెల్త్ కార్డు అమలు చేయాలి సిపిఎస్ రద్దు చేసి పీఎస్ ను పునరుద్ధరించాలి. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలి. శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో అన్ని విభాగాల నుండి ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్లు పాల్గొన్నారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచిన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ఒక్కటి కూడా పరిష్కరించకపోవడం, కమిటీలతో కాలయాపన చేయడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వం





ముందుంచిన ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా భాగస్వాములేనని, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసేది ఉద్యోగులేనని, ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పనిచేసే ఉద్యోగులే ఎక్కువ సమయాన్ని ఎనిమిది గంటల వరకు పనిచేస్తున్నామన్నారు. అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కి మెమోరాండం అందజేయడం జరిగింది. నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి కి ఉద్యోగుల డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో కో కన్వీనర్ వేం యాకుబ్ రెడ్డి కో చైర్మన్లు వాసుదేవా రెడ్డి, ఎం ఆదిరెడ్డి సతీష్ కుమార్ పోడం సమ్మయ్య రాజు నాయక్ ఏ రవికాంత్ సారయ్య, పెన్షనర్స్ అసోసియేషన్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ కందుల జీవన్ కుమార్ , మేడి చైతన్య ఫోర్త్ క్లాస్ అధ్యక్షులు గుగులోతు రమేష్, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, టీజీవో నాయకులు ఎం ప్రకాష్ కే కొమురయ్య ఎం రాజు, కే శిరీష, యశ్వంత్, డి రాజు దుర్గారావు, బి బాలయ్య, టి సారంగపాణి రహీం హైమద్ , అప్పలనాయుడు, టీఎన్జీవో నాయకులు భూకే లాల్ నాయక్, అంబి కుమారస్వామి, వి ఉదయ్ కుమార్ రెడ్డి, ప్రదీప్, నరేష్, పిట్టల రవి, పరంసింగ్ , ప్రనూష, రమాదేవి, కవిత, లక్ష్మీనారాయణ, తేజస్విని మరియు ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయ లు కార్మికులు , పెన్షనర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-శనివారం రోజున రాయినిగూడెం, సర్వాపురం గ్రామాల్లో 'ప్రజా దర్బార్' కార్యక్రమం.
-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17:

ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు మండలం రాయినిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు, సర్వాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో శనివారం సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో ములుగు మండలంలోని సర్వాపురం, రాయిని గూడెం గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాలకు చెందిన ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్ పి, డి ఎఫ్ ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## అప్పుల బాధ తట్టుకోలేక పురుగుల మందు త్రాగి వ్యక్తి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక



అప్పుల బాధను తట్టుకోలేక పురుగుల మందు త్రాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పట్టణంలోని ఆర్ బి నగర్ లో సభావాత్ ధూళి శంకర్ దంపతులు నివాసం ఉంటున్నారు. ఈనెల 6వ తేదీన సభవత్ శంకర్ పురుగుల మందు త్రాగడంతో శంషాబాద్ లోని లిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. అప్పుల బాధ తాళలేక పురుగుల మందును త్రాగినట్లు భార్య దూలికి శంకర్ తెలిపాడు. మెరుగైన చికిత్స నిమిత్తం పట్టణంలోని పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుని ప్రారంభించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

-లబ్ధిదారురాలి ఇంటింటికి వెళ్లి అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన సిరిపురం లక్ష్మికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన11500 రూపాయల చెక్కును శుక్రవారం రోజున ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి స్థానిక వార్డు సభ్యురాలు అక్కపెల్లి శిరీష తో కలిసి లబ్ధిదారురాలు కుటుంబానికి అందజేశారు అనంతరం లబ్ధిదారు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో మేలు చేకూరుస్తుందని చెక్కు మంజూరుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పల్లె బాలయ్య వేషాల పెద్ద రామచంద్రం పాల్గొన్నారు.

## శాస్త్రి పురం రోడ్డు ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్దేవ్ పల్లి నుండి వట్టెపల్లి మీదుగా ఫలక్ నుమా ఆర్టీసీ డిపోను అనుసంధానించే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ 71 కోట్లు ఖర్చు చేసి నిర్మించింది . ఈ రోడ్డు ఓవర్ బ్రిడ్జిని శుక్రవారం నాడు మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ రహమత్ బైగ్ జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసి పూర్తి చేయలేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం మొదలుపెట్టి ప్రారంభించిన పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి రావడం వలన ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రయాణాన్ని సులభతరం చేసిందన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. పాత నగరాన్ని ఒరిజినల్ సిటీగా మారుస్తామని తెలిపారు. చార్మినార్ టూరిస్టులను ఆకర్షించుకునే విధంగా అన్ని వసతులను మెరుగు పరుస్తామన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు అన్యాయం

– కందుకూరి నరేష్

ఆత్మకూరు, ఏప్రిల్ 17: (తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల సర్వేలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సమాజంపై అన్యాయం జరిగిందని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం హనంకొండ జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి నరేష్ ఆరోపించారు. వడ్రంగి, కమ్మరి, స్వర్ణకార (కంసాలి), కంచర, శిల్పి వంటి పంచ వృత్తులను ఒకే విశ్వబ్రాహ్మణ సమాజంగా చూపకుండా విడివిడిగా చూపడం వల్ల సమాజ జనాభా శక్తి తక్కువగా కనిపించేలా చేశారని ఆయన అన్నారు. ఈ ఉపకులాలన్నీ కలిపితే విశ్వబ్రాహ్మణుల జనాభా సుమారు 8,38,183 (4.2%)గా ఉన్నప్పటికీ, విభజించి చూపడం వల్ల సమాజ ఐక్యతకు మరియు రాజకీయ ప్రాతినిధ్యానికి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ గణాంకాలను పునర్వ్యమర్శించి అన్ని ఉపకులాలను ఒకే విశ్వబ్రాహ్మణ కేటగిరీగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## వెంచర్ల ఏర్పాటు దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హాజీపూర్ మండలం వేంపల్లి, మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతాలలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత, పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చాలి




-గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17

టీజీఈ జేఏసీ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శుక్రవారం రోజున నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైనారు నాలుగు ప్రధాన డిమాండ్లతో వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద కన్వీనర్ తాహసిల్దార్ మారుతి రెడ్డి చైర్మన్ బోయన్న గారి నారాయణ టిఆర్టిఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లు నిరసన తెలియచేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యానుఫెస్టోలో తెలిపిన హామీలన్నింటినీ నెరవేర్చాలని ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు ప్రభుత్వము వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడం శోచనీయమన్నారు వారి యొక్క డిమాండ్లు తెలియజేస్తూ రెండో పిఆర్ సి కమిషన్ పొడిగించకుండా జూన్ లోపు అమలుపరచాలి ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు 13 వేల కోట్లు వెంటనే ఏక మొత్తంలో చెల్లించాలి గత చాలా కాలం నుండి ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న హెల్త్ కార్డులను వెంటనే అమలుపరచాలి సిపిఎస్ కంట్రీ బ్యాటరీ పెన్షనర్ స్కీమును రద్దుపరిచి ఓ పి ఎస్ ఓల్డ్ పెన్షన్ స్కీమును అమలుపరచాలి పైన తెలిపిన నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా మిగిలి ఉన్న 64 అంశాలను వెంటనే అమలు పరిచాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో టీచర్లు, ఉద్యోగులు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

**-తాహసిల్దార్ కు మెమోరడం**



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17

రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రంలో భోజన విరామం సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతూ, తహసిల్దార్ గారికి మెమో రాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ర్బ రాష్ట్ర కార్యదర్శి కర్రె పోచయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్, మండల అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సతీష్, విశ్రాంత ఉద్యోగ అధ్యక్షులు విశ్వనాధం,ప్రతాప్, శ్రీరాములు వివిధ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మరియు మండల రెవెన్యూ ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డు అందుకున్న జమ్మికుంట మిలీనియం స్కూల్స్

**-విద్యావ్యవస్థ వివేకం చాటుకున్న న్యూ మిలీనియం కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి..**

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక).




జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం హైస్కూల్,ప్రసిద్ధ విద్యా సంస్థ అయిన లీడ్ నిర్వహించిన శిక్ష అవార్డ్స్ లో భాగంగా, సంస్థ రూపొందించిన కరికులం ఆధారంగా దేశంలోని అనేక పాఠశాలలను సమీక్షించి, ఆ కరికులాన్ని అత్యుత్తమంగా అమలు చేసిన స్కూళ్లను ఎంపిక చేసి ఈ అవార్డులను అందజేస్తారు. ఈ క్రమంలో మిలీనియం స్కూల్ జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచి ఈ శిక్ష అవార్డు ను సొంతం చేసుకుంది. ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం నోవోటల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో మిలీనియం స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ , ఈ విజయానికి ప్రధాన కారణం స్కూల్స్ ప్రిన్సిపాల్స్, టీచర్లు, సిబ్బంది, విద్యార్థుల కృషి అని తెలిపారు. ప్రతి ఒక్కరి అంకితభావం, క్రమశిక్షణ, మరియు నాణ్యమైన బోధన విధానాల వల్లే ఈ గౌరవం సాధ్యమైందని పేర్కొన్నారు. అదేవిధంగా, “మా మిలీనియం స్కూల్ ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా అప్డేటెడ్ వెర్షన్లో ముందుకు సాగుతూ, ఆధునిక విద్యా విధానాలను అమలు చేస్తోంది. విద్యార్థులకు ఉత్తమమైన నేర్చుకునే వాతావరణాన్ని అందించడం మా లక్ష్యం” అని ఆయన అన్నారు. మిలీనియం స్కూల్ ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ఆధునిక బోధన విధానాలను అనుసరిస్తూ ముందుకు సాగుతోంది. ఈ అవార్డు, స్కూల్ నాణ్యతకు మరియు బోధనలో ఉన్న ప్రతిభకు మరో గుర్తింపుగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో విజయాలను సాధిస్తూ, విద్యా రంగంలో మిలీనియం స్కూల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ వరుణ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

**- చిన్ననాటి స్నేహబంధానికి నిలువెత్తు ఉదాహరణ**

ఆత్మకూరు: ఏప్రిల్ 17 ,(తెలంగాణ పత్రిక):



చిన్ననాటి స్నేహం ఎంత బలమైనదో మరోసారి రుజువైంది. కష్టసుఖాల్లో ఒకరికి ఒకరు అండగా నిలబడతామని 1995--96 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ స్నేహబంధాన్ని కార్యరూపంలో చూపించారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బయ్యా పైడి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు 1995--96 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. శుక్రవారం పూర్వ విద్యార్థులు ఆత్మకూరులోని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల రోజులలో కలిసి గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి స్నేహితుడు పైడి రాజు మరణం తమను ఎంతో కలచివేసిందని భావోద్వేగానికి లోనయ్యారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలబడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం మృతుని కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 40,వేల ఆర్థిక సహాయం అందజేశారు. పైడి రాజు పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైనప్పుడు మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. పాఠశాల దశలో ఏర్పడిన స్నేహబంధం జీవితాంతం నిలిచే బంధమని, స్నేహితుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వాములు కావాలని తమ సంకల్పమని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1995--96 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు, స్థానికులు పైడిరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

**-ఓపీ తర్వాత కూడా వైద్యులు ఆసుపత్రిలో ఉండాలి**
**-అవసరమైన వైద్యులు, సిబ్బందిని కాంట్రాక్ట్ విధానంలో వెంటనే నియమించాలి**
**-ప్రైవేట్ ఆసుపత్రులకు అవసరం లేకుండా రిఫర్ చేయరాదు**
**-అన్ని సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందాలి**
**-మందులు, పరికరాల కొరత లేకుండా స్టాక్ నిర్వహణ, యంత్రాల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలి**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక )



ఆసుపత్రిలో వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓపీ సంఖ్యలు తగ్గుతున్న అంశంపై వెంటనే దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రిలో రోజువారీ ఓపీ వివరాలను సమీక్షిస్తూ రోజుకు ఎంతమంది రోగులు వస్తున్నారో తెలుసుకున్నారు. అన్ని విభాగాల్లో అవసరమైన వైద్యులను కాంట్రాక్ట్ విధానంలో వెంటనే నియమించాలని, ఎటువంటి ఖాళీలు లేకుండా చూడాలని ఆదేశించారు. వైద్యులు సమయానికి విధులకు హాజరు కావడంతో పాటు ఓపీ సమయం ముగిసిన తర్వాత కూడా ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత వైద్యులు అందుబాటులో లేరనే ఫీడ్బ్యాక్ ఉన్నందున ఇటువంటి పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని హెచ్చరించారు. ఆసుపత్రిలో వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఓపీ సంఖ్యలు తగ్గుతున్నాయని పేర్కొంటూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ రోగి కూడా సేవల నుండి వెలుపల ఉండకూడదని స్పష్టం చేశారు. కొంతమంది రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారనే ఫీడ్బ్యాక్ ఉన్నందున అవసరం లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులకు పంపకూడదని ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన పరికరాలు లేనప్పుడు తరచుగా కేసులు వస్తున్నట్లయితే వెంటనే ప్రతిపాదనలు పంపించాలని, అవసరమైన పరికరాలు సమకూర్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే రోగికి అవసరమైన అన్ని సేవలు అందేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ స్టాక్లో లేని కానీ అవసరమైన మందుల జాబితాను సిద్ధం చేసి సమర్పించాలని, జిల్లా నిధులతో కనీసం మూడు నెలల స్టాక్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మందులు, ఔషధాలు లేదా ఇతర అవసరమైన వస్తువుల కొరత ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని ఆదేశించారు. వైద్య పరీక్షల కోసం అవసరమైన సామగ్రి స్టాక్ను నిరంతరం తనిఖీ చేయాలని, యంత్రాల్లో లోపాలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. ఆసుపత్రికి అవసరమైన కొత్త ఏసీల కోసం ప్రతిపాదనలు పంపించాలని, వెంటనే ఆమోదం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సెక్యూరిటీ గార్డుల అవసరాన్ని సమర్పించాలని, వాటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు. అత్యవసర కేసుల్లో పేషెంట్ కేర్పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సిబ్బంది మొత్తం 120 మంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 115 మంది మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. ఈ సిబ్బంది మూడు షిఫ్ట్లలో పనిచేస్తారని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అదనపు సిబ్బందిని కాంట్రాక్ట్ విధానంలో నియమించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్. కృపా బాయ్ డాక్టర్.రాజు. డాక్టర్.ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ సెంటర్లో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతం

**-టాస్క్ సెంటర్ జాబ్ మేళా ద్వారా 62 మందికి ఉద్యోగాలు**
**-జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు**

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక )



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్లో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతంగా పూర్తయిందని జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి అధికారి మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 380 మంది అభ్యర్థులు హాజరయ్యారని, అందులో 62 మంది ఎంపిక కాగా, మరో 9 మంది షార్ట్లిస్ట్ అయినట్లు పేర్కొన్నారు. కంపెనీ వారీగా ఎంపికైన అభ్యర్థులు:జి పీ ఈ -- 14 మంది, ఏ జె సొల్యూషన్ -- 16 మంది, వై ఎస్ కే -- 26 మంది, ఎయిర్టెల్ -- 6 మంది, షార్ట్లిస్ట్ అయిన అభ్యర్థులు: వర్ట్యూస్ -- 4 మంది, ఎయిర్టెల్ -- 5 మంది, జాబ్ మేళాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, సెంటర్ ఇంచార్జి కౌసల్య, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్స్, ఇతర కళాశాల ప్రతినిధుల, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా హిందూ సమ్మేళనం

**ఆత్మకూరు: ఏప్రిల్ 17, (తెలంగాణ పత్రిక):**

రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆత్మకూరు, కామారం, నీరుకుళ్ళ, పెంచికలపేట, చౌళ్ళపల్లి గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు, యువత, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ అనంత సాహితి ఆశ్రమానికి చెందిన స్వామి అనంతానంద భారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి హిందువుడి బాధ్యత అని, సమాజంలో ఐక్యత పెంపొందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. యువత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు ముందుకు రావాలని సూచించారు. అలాగే ఆర్ఎస్ఎస్ తెలంగాణ సహ ప్రాంత ప్రచారక్ ప్రభు



కుమార్ మాట్లాడుతూ హిందూ సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం ఎంతో అవసరమని చెప్పారు. సమాజంలో ధార్మిక విలువలను పెంపొందించేందుకు ఇలాంటి సమ్మేళనాలు దోహదపడతాయని తెలిపారు. హిందూ సమాజం బలంగా ఉంటే దేశం కూడా బలంగా ఉంటుందని పేర్కొన్నారు.సీనియర్ జర్నలిస్టు, సెన్సార్ బోర్డ్ సభ్యురాలు దేవికా రెడ్డి మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. కుటుంబాల్లో పిల్లలకు చిన్నప్పటి నుంచే సనాతన విలువలు, సంస్కృతి గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. సమాజంలో ఐక్యత, సౌహార్దం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.



కార్యక్రమంలో భాగంగా గోపూజ, తులసి పూజ నిర్వహించడంతో పాటు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మీడియాకు మాట్లాడిన నిర్వాహకులు ఇలాంటి ధార్మిక, సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేయాలని తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ హిందూ సమ్మేళన ఉత్సవ సమితి నిర్వాహకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎఫ్.ఎల్.ఎన్ లక్ష్య సాధనలో పెద్దపల్లి జిల్లా ముందంజలో ఉండాలి








**-రీడింగ్ కాంప్రెన్షన్, రైటింగ్, గణిత నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి**
**-ఉపాధ్యాయుల వినూత్న బోధన పద్ధతులతో మెరుగైన ఫలితాలు సాధించాలి**
**-వచ్చే విద్యా సంవత్సరానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి**
**-ఎఫ్.ఎల్.ఎన్ ఛాంపియన్ పాఠశాలలకు ప్రశంస పత్రాలు ప్రదానం**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-17 ( తెలంగాణ పత్రిక )**

ఎఫ్.ఎల్.ఎన్ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేసి, ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల భాషా, గణిత నైపుణ్యాలను పెంపొందించడంలో పెద్దపల్లి జిల్లా ముందంజలో నిలవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలోని ఎంబీ గార్డెన్‌లో నిర్వహించిన FLN District Conclave – 2025–26 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రొజెక్టర్ ద్వారా ఎఫ్.ఎల్.ఎన్ జిల్లా రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలను ఎఫ్.ఎల్.ఎన్ ఛాంపియన్ పాఠశాలలుగా ఎంపిక చేసి ప్రశంస పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పఠన అవగాహన (Reading Comprehension - RC) మెరుగుపరచడానికి అనుసరించిన బోధన పద్ధతులు, భాషలలో రచనా నైపుణ్యం (Writing Competency), గణితంలో గుణకం, భాగహారం (**Multiplication & Division**) నైపుణ్యాల పెంపుకు చేపట్టిన తరగతి గది చర్యలపై తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ బేస్‌లైన్, మిడ్‌లైన్, ఎండ్‌లైన్ పరీక్షల ఫలితాలను విశ్లేషించి, విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం మెరుగుపరచాలని సూచించారు. మండలాల వారీగా ఫలితాలను సమీక్షిస్తూ, లోపాలు ఉన్న చోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తుగా ప్రణాళికలు రూపొందించి, ప్రతి విద్యార్థి ప్రాథమిక నైపుణ్యాలు, రీడింగ్ కాంప్రెన్షన్ సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే గడ్డం జగదీశ్వర్, ఆర్. కిరణ్, కృష్ణ రెడ్డి, రవి, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పుష్పలత తదితరులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సూపర్ సమ్మర్ క్యాంప్ వీడియోను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జి.శారద, జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.ఎం.షేక్, అలోక్ ప్రాజెక్ట్ సి.ఈ.ఓ. ప్రమోద్, ప్రతినిధి సమీద్ అహ్మద్, జిల్లాలోని ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, జిల్లా రిసోర్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# టెంపుల్ లలో వరుస దొంగతనాలు చేస్తున్న వ్యక్తి అరెస్టు.. ఇంకోరికోసం గాలింపు

**-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..**

**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక).**




మంచిర్యాల జిల్లాకు చెందిన కుంటాల భీమయ్య (40)అతని సహచరుడు మడక నరసయ్య కలిసి వీణవంక మండలం పరిసర ప్రాంతాల్లోని ఎల్బక-- గంగారం మధ్య పెద్దమ్మ గుడి, కోర్కల్ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ, పెద్దమ్మ తల్లి దేవాలయాలలో, కొండపాక,పెద్దమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి గుళ్ల లో శివారు ప్రాంతాలలో రాత్రి వేళ గుళ్ళ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి బంగారు, వెండి ఆభరణాలు హుండీ నగదు దొంగతనాలు చేసి దొంగలించిన సొమ్మును తాగుడుకు జల్సాలకు వాడుకుని, కొన్ని వస్తువులు నరసయ్య దగ్గర ఉన్నట్లు విచారణలో ఒప్పుకున్నాడు. వీరిలో భీమయ్య కాపలా ఉండగా మడక నరసయ్య దొంగతనాలు చేయడం వీరి విధానంగా ఉంది. తేదీ 16 ఏప్రిల్ 2026న మరల దొంగతనం చేయుటకు రెడ్డిపల్లి గ్రామం వైపు తిరుగుతూ, రెక్కి చేస్తు అనుమానాస్పదంగా తిరుగుతూ.. ఉండగా భీమయ్యను పోలీసులు అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి రూ.1000 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగినది. నరసయ్య పరారీలో వున్నాడు . ఇట్టి కేసు లలో కుంటాల భీమయ్య అను వ్యక్తిని గురువారం రాత్రి రిమాండ్ కు పంపనైనదని,వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# ఘన్ముక్ల లో కుటుంబ సభ్యుల స్మారకార్థం చలివేంద్రాన్ని ప్రారంభించిన 7 వార్డు సభ్యుడు వీణవంక అనిల్

**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 17( తెలంగాణ పత్రిక).**



వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా గన్ముకుల గ్రామ పంచాయతీ 7వ వార్డు సభ్యుడు వీణవంక అనిల్ తండ్రి కీ॥శే॥ వీణవంక మల్లయ్య, అన్నయ్య కీ॥శే॥ వీణవంక కుమార్ జ్ఞాపకార్థంగా శుక్రవారం గ్రామపంచాయతీ వద్ద ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గాజుల శంకర్ , ఉప సర్పంచ్ నాగిడి అనిల్ రెడ్డి శుక్రవారం చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "ఎండలు మండుతున్న ఈ సమయంలో దాహంతో ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ నందు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాం. మే నెలాఖరు వరకు ఇది కొనసాగుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజుల శంకర్ ఉప సర్పంచ్ నాగిడి అనిల్ రెడ్డి వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, మాజీ ఎంపీటీసీ నాగిడి సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# త్రాగునీటితో వార్డు ప్రజల ఇబ్బందులు

**-బోరు మోటర్ రిపేర్ చేయాలని కోరుతున్న స్థానికులు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు మూడు వార్డుకు సంబంధించి బోరు మోటర్ కాలిపోవడంతో మోటర్ మెకానిక్ షాపుకు తరలించి 15 రోజులు అవుతున్న ఇప్పటివరకు వార్డ్ సభ్యులు పట్టించుకోవడం లేదు అంటూ వార్డు ప్రజలు వాపోతున్నారు వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్ ఎగదండి స్వామిని వివరణ కోరగా బోరు ప్రెస్సింగ్ చేయించేది ఉందని, అందుకే బోరు మోటర్ బిగించడం లేటు అవుతుందని తెలిపారు ఇట్టి సమస్య చిలుక వెంకటి ఇంటి వద్ద హనుమాన్ గుడి టెంపుల్ వద్ద బోరు ప్రెస్సింగ్ చేసేది ఉందని ఇట్టి విషయాన్ని ఈవో వినీల్ రెడ్డి కి దృష్టికి తీసుకువెళ్లామని నాలుగైదు రోజులలో పాలకవర్గం సమావేశం నిర్వహించి తీర్మానం చేసి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈవో తెలిపారని వార్డు ప్రజలు తమకు సహకరించాలని ప్రజలకు తాగునీటినీ అందించే బాధ్యత మావార్డు సభ్యులు పై ఉన్నదని అన్నారు.



# ఫోటో వీడియో గ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా రాచర్ల వేణు కుమార్ ఎన్నిక



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాచర్ల వేణు కుమార్ ఉధ్యక్షుడిగా దుంపటి సాయి కుమార్, కోశాధికారిగా గుమ్ముల రాజు, ప్రచార కర్తగా రాచర్ల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రాచర్ల వేణు కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వృత్తిపరంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ, ఫోటోగ్రఫీ రంగాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఫోటో మరియు వీడియో గ్రాఫర్లు పాల్గొని, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాడి గేదెల పెంపకం పథకానికి దరఖాస్తు గడువు ఏప్రిల్ 23 వరకు పొడిగింపు

**-కార్యనిర్వహక సంచాలకులు జి. శ్రావణ్ కుమార్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక )**



వార్షిక ప్రణాళిక 2025-26 సంవత్సరానికి గాను జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పెంపకం పథకానికి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల గడువును ఏప్రిల్ 23 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వహక సంచాలకులు.జి.శ్రావణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సంబంధిత మున్సిపల్ , మండల పరిషత్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, పాడి గేదెల పథకం కోసం కనీసం 10 గుంటల భూమి కలిగి ఉండటం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 20లోపు https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యనిర్వహక సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# డిప్యూటీ సీఎంతో ఆర్టిజన్స్ కార్మికుల చర్చలు సఫలం.. డిమాండ్లకు పూర్తి హామీ

**-డిప్యూటీ సీఎం భట్టి, శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపిన కార్మిక లోకం..**
**-టిఏవిఈ జాక్ 1535 టీజీ ట్రాన్స్కో స్టేట్ వైస్ చైర్మన్ వూట్ల ప్రభుదాస్..**

**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 17( తెలంగాణ పత్రిక).**




తెలంగాణ రాష్ట్రంలో టీవిఎవి జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టిజన్ కార్మికులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గత తొమ్మిది రోజులుగా స్ట్రైక్ చేస్తున్న తరుణంలో, ప్రభుత్వం చర్చలకు దిగివచ్చి శుక్రవారం ఆర్టిజెన్స్ కార్మికులతో ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో జరిగిన చర్చలు సఫలమైనవని, ఆర్టిజన్స్ డిమాండ్స్ను నెరవేరుస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇవ్వడం జరిగిందని,డిప్యూటీ సీఎం ఆర్టిజెన్స్ కార్మికుల స్ట్రైక్ ను విరమింప చేశారు. గత 10 రోజులు రాష్ట్రవ్యాప్తంగా స్ట్రైక్ లో పాల్గొన్న ఆర్టిజన్ మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, డిమాండ్స్ నెరవేర్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు , మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, టిఏవిఈ జాక్ 1535 టీజీ ట్రాన్స్కో స్టేట్ వైస్ చైర్మన్ వూట్ల ప్రభాస్ సంతోషాన్ని వ్యక్తపరిచారు. 1535 వ్యవస్థాపక అధ్యక్షులు వజీర్ వూట్ల ప్రభుదాస్, పులి కోటి గౌడ్, ప్రమోద్, కీర్తి శ్రీనివాస్ చందర్ సింగ్, ఆర్టిజన్ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గోరక్ష చట్టాలను అమలు చేయాలి

**-తాహసిల్దార్ మాలతి కి వినతిపత్రం**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17



గోరక్షక చట్టాలను అమలు చేయాలని నిరసిస్తూ బిజెపి మండల అధ్యక్షులు పోగుల రాజు ఆధ్వర్యంలో తహసిల్దార్ మాలతీకి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చట్ట విరుద్ధంగా సాగుతున్న గోవధ శాలలను వెంటనే మూసివేయాలని, అక్రమంలో ఉన్న గోచర భూములను విముక్తి చేయాలని, ప్రస్తుతం గుర్తింపు పొందిన గోశాలలకు నిధులు విడుదల చేయాలని, గో ఆధారిత వ్యవసాయం చేస్తున్న రైతులకు గోపోషకులకు సహాయం అందించాలని, వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సి.ఎస్.ఆర్ నిధులతో జిల్లా పరిషత్ స్కూల్ కి ఇన్ఫినిటీ వారి సహాయం




తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి)ఏప్రిల్ 17,

జహీరాబాద్ శాఖ (ఇన్ఫినిటీ ఫిన్‌కార్ఫ్ సొల్యూషన్స్) సంస్థ గురువారం రోజున మొగుడంపల్లి మండలంలోని,ధనసిరి(గ్రామ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రయోగశాల పరికరాలను (బల్లలు, కుర్చీలు, అల్మారాలు) విరాళంగా అందించినందుకు గర్విస్తోంది. ఈ కార్యక్రమం, విద్యార్థులకు సైన్స్ సబ్జెక్టులలో మెరుగైన ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడం ద్వారా వారి అభ్యసనను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుంది. మేము విద్యకు మరియు సమాజ అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాము. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు ప్రదాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు, మరియు ఇన్ఫినిటీ ఏరియా మేనేజర్ సోమ రామ్‌రెడ్డి, ఏరియా సేల్స్ మేనేజర్ జి నరేష్, బ్రాంచ్ మేనేజర్ ఎం.మహేష్ మరియు బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్ జి శ్యామ్ సుందర్ సిబ్బంది అనిల్,మంతేష్, బి.అనిల్ వెంకటేష్,శ్రీకాంత్,సురేఖ పలువురు పాల్గొన్నారు. అనంతరం ఇన్ఫినిటీ ఫిన్ కార్ఫ్ యాజమాన్యానికి ధనసిరి గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు శాలువాతో సత్కారించి సమాజ అభివృద్ధిలో భాగంగా విద్య సంస్థలకు, సి.ఎస్.ఆర్ సహాయ నిధులు అందిచడం ఎంతో గొప్పపని అని గ్రామంలోని ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు.

# పిల్లలతో మాట్లాడుదాం...

## సృజనాత్మకతకు అంగన్వాడీలు వేదిక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, తెలంగాణ పత్రిక



పోషణ పక్షం కార్యక్రమాల సందర్భంగా సిరిసిల్ల ప్రాజెక్టు పరిధిలోని గూడెం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సృజనాత్మక కృత్యాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులలో సృజనాత్మకతను వెలికితీసే ముఖ్య వేదికలని పేర్కొన్నారు.బాలలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా, స్నేహపూర్వక వాతావరణంలో పాఠాలు బోధించడం జరుగుతుందని తెలిపారు. ఆటలు, పాటలు, కృత్యాల ద్వారా విద్యను అందించడం వల్ల పిల్లల సమగ్ర వికాసం సాధ్యమవుతుందని వివరించారు. ముఖ్యంగా, మనిషి మేధో వికాసంలో తొలి 1000 రోజులు అత్యంత కీలకమని, ఈ దశలో పిల్లలకు ఒత్తిడి లేకుండా ఆటపాటలతో విద్య అందించడం ద్వారా వారికి బంగారు భవిష్యత్తును నిర్మించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, ఉపసర్పంచ్, గ్రామ నాయకులు శ్రీనివాసరావు, డిహబ్ కోఆర్డినేటర్ రోజా, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు బాలయేసు యాజమాన్యం- విద్యార్థుల చేయూత







దేవరుప్పుల, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన దేవరుప్పుల గ్రామానికి చెందిన వికలాంగుల కుటుంబానికి శుక్రవారం బాలయేసు హై స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు చేయూతనందించారు. గ్రామానికి చెందిన ఉప్పుల మల్లయ్య అతని భార్య ఇద్దరు వికలాంగులే.. ఈ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరీ కాగా గృహ నిర్మాణం పూర్తి కావస్తోంది. ప్రారంభించడానికి తగినంత ఆర్థిక వనరులు లేకపోవడంతో ఆ కుటుంబం బాలయేసు యాజమాన్యాన్ని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు మానవతా దృక్పథంతో ఆలోచించి ఆ కుటుంబానికి చేయూతనందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం కలిసి తోచిన విధంగా విరాళాలు సేకరించి రూపాయలు 75000 ఉప్పుల మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. అంతేకాకుండా వారి జీవనోపాధిని గుర్తించి కూరగాయల వ్యాపారం చేసుకునేందుకు తగినంత సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ జేసురాజుతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం







**-రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్**

**-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, తెలంగాణ పత్రిక

వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు.ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ నుంచి వారోత్సవాల సందర్భంగా అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో జిల్లాలోని ఆర్టీసీ, విద్యాసంస్థలు, ఆటో, మున్సిపల్, ఇతర వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్సపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ..ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా స్పందించి ప్రాణాలు కాపాడేది వాహనాల డ్రైవర్లేనని తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనల మేరకు మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,అలాగే విద్యార్థుల రవాణాలో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. 'రహావీర్' పథకం కింద ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులను సమీప ప్రధాన రహదారుల వెంబడి ఉన్న ఆసుపత్రులకు తరలిస్తే, వారికి వారం రోజులపాటు ఉచిత చికిత్స అందిస్తూ.. రూ.1,50,000 వరకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని వివరించారు. ప్రమాద సమయంలో భయపడకుండా బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి 'రహావీర్' పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం ఇస్తామని తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని, ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణలో రోజుకు సుమారు 70 రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయని అందులో 20 వరకు మరణాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఓవర్ స్పీడ్, తప్పుగా ఓవర్ టేకింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వాహనాలు 80 కిమీ వేగ పరిమితి లోపలే నడపాలని, ముఖ్యంగా ప్రధాన రహదారులపై ఉన్న స్పీడ్ సైన్ బోర్డులను పాటించాలని సూచించారు. సీట్ బెల్ట్ ధరించకపోవడం, హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. దేశంలో గత ఏడాది 4,70,000 ప్రమాదాలు జరిగాయని,దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. యుద్ధాలు, వ్యాధుల ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని పేర్కొన్నారు. తమ కుటుంబ, పిల్లల బాధ్యతను గుర్తు పెట్టుకొని జాగ్రతగా వెళ్లాలని పేర్కొన్నారు. ప్రతి నెలా రోడ్డు సేఫ్టీ కమిటీ మీటింగ్ ఆర్అండ్ బీ,పీఆర్, పోలీస్, రవాణా శాఖా, ఆర్టీసీ అధికారులతో సమావేశం పెడుతున్నామని, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, నివారణ చర్యలు,సైన్ బోర్డ్స్ ఏర్పాటు తదితర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. స్కూల్ ఆటోలు, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దని స్పష్టం చేశారు. డ్రైవర్లకు కంటి పరీక్షలతో ఎంతో మేలని, వైద్యుల సూచన మేరకు కంటి అద్దాలు వాడాలని సూచించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటి ఆధ్వర్యంలో జిల్లాలో 08 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగింది. కొదురుపాక బ్రిడ్జ్ చౌరస్తా, నందికమాన్ చౌరస్తా, వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ చౌరస్తా,సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా, పెద్దూర్, ఎల్లారెడ్డిపేట హెచ్‌పి పెట్రోల్ బాంక్ వద్ద, తంగళ్ళపల్లి పద్మనగర్,, సారంపల్లి లుగా గుర్తించడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని వాహనాదాహరులు జాగ్రత్తగా వెళ్లాలన్నారు. జిల్లాలో వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మేజర్లకే జాగ్రత్తలు చెపుతూ వాహనాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం వాహనాల డ్రైవర్లతో కలసి రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, తహసీల్దార్ మహేష్ కుమార్, సీ.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, సురేష్, ఎస్.ఐ లు, పోలీస్, రవాణా శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు అజాగ్రత్తగా నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు

**-మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు**

మెదక్‌జిల్లాచిన్నశంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్17



వాహన డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించుకోవాలని మెదక్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సూచించారు శుక్రవారం చిన్న శంకరంపేటలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఎం.వి.ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనాలను అజాగ్రత్తగా నడపడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సింధు వివరించారు మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు గురికా వద్దని ఎస్ఐ నారాయణగౌడ్ సూచించారు మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్లను ధరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వాహనదారులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడేందుకు మాక్ డ్రిల్ నిర్వహణ

**- సీఐ సంతోష్**

ఆత్మకూరు: ఏప్రిల్,17 (తెలంగాణ పత్రిక)

ఆత్మకూరు మండలంలోని గూడెపాడ్ సెంటర్లో శుక్రవారం స్థానిక సీఐ సంతోష్ ఆధ్వర్యంలో రహదారి ప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలి, గాయపడిన వారికి ఎలా ప్రథమ చికిత్స అందించాలి అనే అంశాలపై పోలీసుల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు.దేశవ్యాప్తంగా జరుగుతున్న అరివ్ అలైవ్ నాలుగో దశ కార్యక్రమాల్లో భాగంగా ఐదవ రోజు షెడ్యూల్ ప్రకారం ఆత్మకూరు పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్, ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ సిబ్బంది కలిసి గూడెపహాడ్ సెంటర్లో ప్రజలకు అవగాహన కల్పించారు. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు ఎలా స్పందించాలి, గాయపడిన వారికి కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సీపీఆర్) విధానం ద్వారా ప్రాణాలు ఎలా కాపాడవచ్చో మాక్ డ్రిల్ ద్వారా ప్రత్యక్షంగా





చూపించారు. ప్రమాదం జరిగినప్పుడు గాయపడిన వారిని భయపడకుండా సమీప ఆసుపత్రికి వెంటనే తరలించడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి తొలి గంట అత్యంత కీలకమని, దీనిని గోల్డెన్ హవర్ అని పిలుస్తారని తెలిపారు. ఈ సమయంలో సరైన చికిత్స అందితే ప్రాణాలు రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రహవీర్ స్కీం గురించి కూడా వివరించారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం ప్రోత్సాహక నగదు అందజేస్తుందని చెప్పారు. అదేవిధంగా ప్రమాదాల సమయంలో తక్షణ వైద్య సహాయం అందించేందుకు అమలు చేస్తున్న పీఎం రాథ్ స్కీం గురించి ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, వాహనదారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి ప్రమాదాలు జరిగితే బాధితులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సహాయం చేయాలని పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు.

# హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

**-ప్రచార రథాన్ని ప్రారంభించిన**
**-హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు చింతకాయల దుర్గేష్**

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 17:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం సందర్భంగా ఈ నెల 19న ఆదివారం సాయంత్రం 4 గంటలకు పాపన్నపేట మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని హిందూ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం హిందూ సమ్మేళన ప్రచార రథాన్ని సమ్మేళన సమితి అధ్యక్షులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం లక్ష్యంగా ఈ హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని సమ్మేళన అధ్యక్షుడు దుర్గేష్ జి తెలిపారు సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా యువతలో దేశభక్తి, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడమే ఈ




కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా బ్యాతోల్ తిమ్మాయిపల్లి శాంతానంద స్వామీజీ, ఆర్ఎస్ఎస్ మెదక్ జిల్లా కార్యవాహ ఓంకార్ జి, గంగాభవాని వారి ఉపన్యాసాలు హిందూ ధర్మం, సంస్కృతి, సమాజ నిర్మాణం వంటి అంశాలపై ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. హిందూ సమ్మేళనంలో భూమాత, గోమాత, గంగామాత, తులసి మాత, గీతామాత, పూజలు ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు



వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పాపన్నపేట మండల కేంద్రంతో పాటు తదితర గ్రామాల నుండి భక్తులు హిందూ సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కార్య నిర్వహణ అధ్యక్షులు, కార్యదర్శి మరియు సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ సమన్వయంతో సుపరిపాలన అందించాలి

**-పంచాయతీరాజ్ చట్టంలో నిబంధనలకు లోబడి గ్రామ పాలన కొనసాగాలి**
**-సమ్మర్ యాక్షన్ ప్లాన్ తో గ్రామాలలో డ్రింకింగ్ వాటర్ సమస్యలను నిర్మూలించాలి**
**-15వ ఆర్థిక సంఘం విధుల వినియోగంపై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు వర్క్ షాప్ నిర్వహణ**
**-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 17 ఏప్రిల్

పంచాయతీరాజ్ చట్టంలో నిబంధనలకు లోబడి గ్రామ పాలన కొనసాగాలని.ప్రతి సర్పంచ్ గ్రామానికి లీడర్ గా వ్యవహరిం. చాలని. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓలు, కంప్యూటర్ ఆపరేటర్లకు 15 ఆర్థిక సంఘం నిధుల వినియోగం పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ






సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో 15 వ ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా వినియోగించి గ్రామా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు మోడల్ గా తీర్చిదిద్దాలని, గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులపై దృష్టి సారించాలన్నారు, అంగన్వాడీ బిల్డింగ్స్, జిపి బిల్డింగ్స్ లేని గ్రామాలకు నూతన బిల్డింగ్స్ ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రత్యేక అధికారి, పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ సమన్వయంతో గ్రామ పంచాయతీలో పనులు సవ్యంగా నడవాలన్నారు. గ్రామాల్లో సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని 15 ఆర్థిక సంఘం నిధులను అన్ని గ్రామాలకు ప్రభుత్వం అందించిందని ,వాటితో గ్రామాల్లో సమస్యలు లేకుండా ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలన్నారు. నిధుల వినియోగం లో అక్రమాలకు తావులేదన్నారు. నిధులు సక్రమంగా వినియోగించక పోతే ,అక్రమాలు జరిగితే సర్పంచ్ , కార్యదర్శుల పై చర్యలకు వెనకాడబోమని హెచ్చరించారు. గ్రామాల్లో త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఈ.ఈ మిషన్ భగీరథ ఇంట్రా సంపత్ కుమార్, గ్రిడ్ డి.ఈ నాగభూషణం, డిఎల్పిఓలుసాయి బాబు, తిరుపతి రెడ్డి ,అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

**-ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ ల నిరసన, ర్యాలీ**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/గంగారంఏప్రిల్17. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ ఉద్యోగ జాక్ పిలుపుమేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల సాధన కోసం, శుక్రవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరసన కార్యక్రమాలలో భాగంగా, గూడూరు తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు హాజరై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడమే కాకుండా, డిమాండ్ల సాధనకై తహసిల్దార్ నిమ్మతోట నాగ భవాని కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ నేతలు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం బాధాకరమని, పలుమార్లు జేఏసీ ప్రభుత్వంతో స్నేహపూర్వక చర్చలు జరిపిన ఏ ఒక్క హామీని నెరవేర్చక, ఉద్యోగుల పట్ల చిన్నచూపుతో వ్యవహరించడం పట్ల నేడు, ఈ కార్యక్రమానికి జేఏసీ పిలుపునిచ్చిందని తెలిపారు. ప్రధాన డిమాండ్ లు పి ఆర్ సి ని వెంటనే అమలు పరచలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్లు పునరుద్ధరించాలని, పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల



చేయాలని, ఈ హెచ్ ఎస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని, 317 జీవో బాధితుల ఉపశమనం కోసం ప్రభుత్వం విడుదల చేసిన, 190 జీవోను అన్ని శాఖల ఉద్యోగులకు అమలు పరచాలని, ఇతర 63 డిమాండ్లను నెరవేర్చాలని ఉద్యోగులు ముక్తకంఠంతో తీవ్రస్థాయిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యాచరణలో భాగంగా తదుపరి జరిగే పోరాటాలలో ప్రభుత్వ వైఖరిని, ప్రజలకు అర్థమయ్యేలా క్షేత్రస్థాయిలో ఎండకడతామని, ఆ లోపే ప్రభుత్వం సముచిత నిర్ణయంతో ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి అభాసుపాలు కాకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నేతలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగస్తులు పెన్షనర్ లు కూడా పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ లో దుస్తులు పంపిణీ

**-మద్రిగూడెం ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్ ఆధ్వర్యంలో**



పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల కేంద్రం పరిధిలోని మద్రిగూడెం గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారంతో మద్రి గూడెం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, దుస్తులు పంపిణీ చేసిన, ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బట్టు సుశీల, పిల్లల తల్లులు, మహిళా సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అక్షర పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




ముధోల్: 17ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాలలో గురువారం గ్రాడ్యు యేషన్ డే వేడుకలను అత్యంత ఉత్సాహంగా, ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు.ఈ సంద ర్భంగా చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు, టోపీలు ధరించి స్టేజీపై ఎలాంటి భయం, బెరుకు లేకుండా చక్కటి ఆంగ్లంలో తమ అనుభవా లను వ్యక్తపరిచారు. ఇంత చిన్న వయసులోనే వారిఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యం అందరినీ ఆకట్టు కుని, తల్లిదండ్రులకు గర్వకారణం గా నిలిచింది.అనంతరం పాఠశాల డైరెక్టర్ జారికోటి సుభాష్ మాట్లాడు తూ..ఈ విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించి పై తరగతులకు వెళ్తున్న విద్యార్థులందరికీ శుభాకాం క్షలు. రాబోయే సంవత్సరంలో క్రమశిక్షణతో చదివి, ఉన్నత మార్కులు సాధించి జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలి" అని ఆకాంక్షించారు. విద్యా సంవత్సరం పొడవునా విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ నేర్పుతూ వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ అలరించాయి. గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయికుమార్, అకడమిక్ డైరెక్టర్ మధు షిండే, సంతోష్, మహేందర్లతో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చివ్వేంల మండలంలోని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి



సూర్యాపేట , తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 17

సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలంలోని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి, ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అంజద్ అలి, ఉండ్రుగొండ సర్పంచ్ గుడిసె రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, చెంచల మణిలత శ్రీనివాస్, కొనతం రాజేష్ రెడ్డి, సేవదాల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచల నిఖిల్, పడిదల నిఖిల్, నాగు నాయక్, వాజిద్ మియా తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లె బస్టాండ్ వద్ద చల్లటి నీటి పంపిణీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లె గ్రామంలోని బస్టాండ్ వద్ద ప్రజలకు ఉపశమనంగా చల్లటి తాగునీటిని పంపిణీ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో ప్రయాణికులు, గ్రామస్తులు నీటిని స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, జనగామ లక్ష్మణ్, ఏందిరా బాలయ్య, రాజేంద్రప్రసాద్, ఆవుల నాగరాజు, ఇల్లెందుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచనలో మొదటి బహుమతి పొందిన ఆల్ఫ్రెడ్ నోబెల్ హైస్కూల్ విద్యార్థిని వర్షిత

-బహుమతి ప్రధానం చేసిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి



కరీంనగర్/వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాల్లో అర్రైవ్-అలీవ్ అనే అంశంపై జిల్లా స్థాయిలోపోలీస్ హెడ్ క్వార్టర్ లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా, చల్లూరు గ్రామంలోని ఆల్ ఫ్రైడ్ నోబెల్ హైస్కూల్ విద్యార్థిని ఏడెల్లి వర్షిత ప్రథమ విజేతగా నిలవగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి, విద్యార్థిని ని ప్రశంసిస్తూ, ఏడెల్లి వర్షిత కు బహుమతిని ప్రధానం చేస్తూ, ప్రత్యేకంగా వర్షితను అభినందించారు.ఈ బహుమతి ప్రధానోత్సవం లో కరీంనగర్ సిపి గౌస్ ఆలం, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, ఆల్ఫ్రెడ్ నోబెల్ హైస్కూల్ కరస్పాండెంట్ మనోజ్ కుమార్, పాఠశాల సిబ్బంది, తోట విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనానికి తరలిరండి

-హిందూ సమ్మేళ సుశ్రీ స్వామి సునీతానంద సరస్వతి





మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17

ఈనెల 19వ తేదీన మెదక్ జిల్లాచిన్న శంకరంపేట పట్టణంలోని ఈనెల 19న సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ సోమేశ్వర దేవాలయం వద్ద నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి హిందువులు అధిక సంఖ్యలో రావాలని హిందూ సమ్మేళన చిన్న శంకరంపేట లో తెలిపారు. భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతం మరియు హిందూ సమాజం అని వెల్లడించారు. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 లో ప్రారంభించబడిందని వెల్లడించారు. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుశ్రీ స్వామి సునితానంద సరస్వతి (కన్య గురుకుల మాందాపూర్) ముఖ్య వక్త శ్రీ రామ్ ప్రసాద్ సీనియర్ (ఆర్ఎస్ఎస్ ప్రచారకులు) మహిళవక్త శ్రీ గీత అగర్వాల్ (డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్) గార్లు వస్తున్నారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గడప లోపల కులం గడప దాటడానికి హిందువులం ప్రియ బంధువులం అన్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమ్మేళనం నేడు తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రంగారావు, తోపాటు లక్ష్మారెడ్డి ఆర్ఎస్ఎస్ బౌద్ధ ప్రచారకు లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల భారంతో వృద్ధుడు ఆత్మహత్య

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల పరిధిలోని వరదవెల్లి గ్రామానికి చెందిన వల్లంపట్ల ఎల్లయ్య (71) అప్పుల భారంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇటీవల కొత్త ఇల్లు నిర్మించుకోవడంతో అప్పులు పెరగడం, వాటి ఒత్తిడి తట్టుకోలేక జీవితం పట్ల విరక్తి చెందిన ఆయన, శుక్రవారం తెల్లవారుజామున తన కొత్త ఇంటి మెట్ల వద్ద లుంగీతో ఉరివేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు.ఈ ఘటనపై మృతుడి కుమారుడు వల్లంపట్ల దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు బోయినపల్లి ఎస్ఐ ఎన్. రమాకాంత్ తెలిపారు.

## నాయకపోడు జనాభాను గణనలో తక్కువగా చూపుతున్నారు

తెలంగాణ పత్రిక/దమ్మపేట (ఏప్రిల్ 17)



నాయకపోడు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పసుల బుచ్చయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నాయకపోడు జనాభాను తక్కువగా చూపుతున్నారని, గణనలో తప్పులు దొర్లాయి అని ఆరోపిస్తున్నారు. 1949లో చెంచు, గోండు, కొలమ్, కోయ, నాయకపోడు వంటి 9 గిరిజన తెగలను గుర్తించారు. ఆ తర్వాత 1950లో మరో తెగను కలిపి మొత్తం 10 తెగలను గుర్తించారు. తొలుత స్వతంత్ర తెగగా ఉన్న నాయకపోడు తెగను, ఆ తర్వాత గోండు తెగలో ఉపకులంగా కలపడం వలన తమ ప్రత్యేక గుర్తింపును, ప్రయోజనాలను కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను విడిగా గుర్తించాలని 2025 సంవత్సరంలో తెలంగాణ గవర్నర్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు వినతులు అందించాము అన్నారు. దీనిపై చర్చలు జరిపి, నాయకపోడు లను స్వతంత్ర గిరిజన తెగగా ప్రకటించడానికి 6 నెలల సమయం కోరారని, 2026 ఫిబ్రవరి 28 లోపు ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లు ఇందులో పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల 16-04-2026 నాటి రిపోర్టు ప్రకారం నాయకపోడుల జనాభాను కేవలం 16,000 గానే చూపిస్తోందని, ఇది వాస్తవ విరుద్ధమని, రాష్ట్రంలో నాయకపోడుల జనాభా సుమారు 6,00,000 (ఆరు లక్షలు) పైచిలుకు ఉంటుందని వారు తెలియజేశారు. తమ జనాభాను తక్కువ చేసి చూపడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, నాయకపోడు తెగను స్వతంత్ర తెగగా గుర్తించి, ఖచ్చితమైన జనాభా లెక్కలను ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి పై తెలిపిన వివరాలతో కూడిన లేఖ ద్వారా తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకపోడు సంఘ రాష్ట్ర సెక్రెటరీ భోగిరస్వామి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రెటరీ తాళ్ళ దుర్గయ్య, కాసిని శ్రీనివాసరావు, పూసి నరేష్, గుళ్ళా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం కొనలేని చేతగాని ప్రభుత్వం

-పది రోజులుగా పడిగాపులు ఎందుకు?
-ధాన్యం తడిస్తే నష్టం ప్రభుత్వమే భరించాలి
-రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక):





ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కాంటాలు వేయలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో చూస్తున్నామని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి పది రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ ఒక బస్తా ధాన్యాన్ని తూకం వేయలేదని రైతులు తెలిపారు. ధాన్యం రాశులు పోసుకొని నిద్రాహారాలు మాని కాపలాగా ఉండాల్సి వస్తుందని రైతులు ఆవేదన వెలిబుచ్చారు. అకాల వర్షం సంభవిస్తే ఆ నష్టాన్ని ఎవరు భరించాలని రైతులు దయాకర్ రావుకు వివరించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ చేతకానప్పుడు మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని కేంద్రాలను ఎందుకు ప్రభుత్వం ప్రారంభించిందని ఆయన ప్రశ్నించారు. రైతుల బాధ ఏదో వారు పడేవారు కదా అని ఆయన అన్నారు. కొనుగోలు చేస్తామని కేంద్రాలను ప్రారంభించి రైతులను నట్టేట ముంచుదామనే ప్రయత్నం చేస్తుందన్నారు. గన్ని సంచులు వచ్చి ఐదు ఆరు రోజులైనప్పటికీ ప్రభుత్వం అలాట్మెంట్ ఎందుకు ఇవ్వడం లేదని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో ధాన్యం రాశులు తడిసి ముద్దైతే, వరదల వల్ల కొట్టుకుపోతే ఆ నష్టాన్ని ప్రభుత్వమే భరించాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతుల సమక్షంలో జనగామ జిల్లా కలెక్టర్ తో ఆయన ఫోన్లో మాట్లాడారు. నేటి నుంచి మండలంలో కొనుగోలు ప్రారంభిస్తామని కలెక్టర్ దయాకర్ రావుకు హామీ ఇచ్చారు. అనంతరం మళ్లీ ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యం ప్రతి గింజను ప్రభుత్వం కొనాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. లేనిచో ప్రజల పక్షాన ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్, నాయకులు బసవ మల్లేశం, కొల్లూరు సోమయ్య, బసవ వెంకన్న, పలు గ్రామాల సర్పంచులు, మండల, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి పట్టుబడ్డ బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ

కామారెడ్డి , ఏప్రిల్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఉమ్మడి జిల్లాలోని అవినీతి అధికారులపై ఏసీబీ దృష్టి సారించింది. వరుస దాడులతో అవినీతి అధికారుల గుండెల్లో పరుగులు పెట్టిస్తోంది. అయినా అధికారులు లంచాలు తీసుకోవడం మానుకోవడం లేదు. తాజాగా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ ఏసీబీకి చిక్కారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఓ కల్లు దుకాణాన్ని ఎలాంటి ఆటంకం లేకుండా నడుపుకునేందుకు సీఐ రూ. 2 లక్షలు డిమాండ్ చేశారు. దాంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా శుక్రవారం సీఐ అద్దెకు ఉంటున్న ఇంట్లో బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. దాంతో అతని ఇంట్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. సీఐ బ్యాగులో అదనంగా లెక్క చూపని రూ. 45,760 నగదును కలిగి ఉండడంతో వాటిని కూడా ఏసీబీ సీజ్ చేసింది. నిందితుడిని అరెస్టు చేసి హైదరాబాద్లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు. ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే టోల్-ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్ 9440446106 లేదా అధికారిక సోషల్ మీడియా ప్లాట్ఫాంల ద్వారా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని కోరారు.

## రక్తదాతలకు హెల్మెట్ లు అందజేయడం అభినందనీయం

-చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు అభినందనీయం
-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, ఏప్రిల్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర (ఐపీఎస్) ను కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఎస్సీ ఎస్టీ జిల్లా ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా నిర్వహించి రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా అంబేద్కర్ జయంతి సందర్భంగా అత్యధికంగా 189 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,రక్తదానం చేసిన రక్తదాతలకు మంగళవారం రోజున శ్రీ స్వర్ణయుగ పరంజ్యోతి కల్కి ఆలయంలో హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని దానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానించడం జరిగింది, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాల ఏర్పాటు చేయడమే కాకుండా, ఇప్పటివరకు 6 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం అభినందనీయమని, ట్రాఫిక్ అవగాహనలో భాగంగా హెల్మెట్ల ను అందజేస్తున్నందుకు కామారెడ్డి రక్తదాతల సమూహం, ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంట దగ్ధం

-చేతికొచ్చిన పంట బుగ్గిపాలు

ఖమ్మం తెలంగాణ పత్రిక ప్రతినిధిఏప్రిల్ 17





రఘునాథపాలెం గ్రామంలో కాత్రాల పుల్లయ్య తండ్రి సంగయ్య రైతు పొలంలో నాలుగు ఎకరాల మొక్కజొన్న పూర్తిగా కాలిపోవడం జరిగింది దీనికి కారణం లెవెన్ కె.వి కరెంటు వైర్లు కిందికి ఉండటం కారణం పంటకు సాట్ సర్క్యూట్ అయి నాలుగు ఎకరాల మొక్కజొన్న పూర్తిగా కాలిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు మాట్లాడుతూ చేతికి వచ్చిన పంట విద్యుత్ షార్క్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంట కాలిపోవడంతో రైతు మనో ఆవేదన చెంది తనకు న్యాయం చేయాలని కోరారు.

# గూడూరును ఆదివాసి నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

**-ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిగి నాగేశ్వరరావు దొర డిమాండ్**

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్17(తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు, కొత్తగూడ, గంగారం, బయ్యారం మండలాలను కలుపుతూ.. ఎస్టీ నియోజకవర్గ ఏర్పాటు చేయాలని, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిగే నాగేశ్వరరావు దొర డిమాండ్ చేశారు. దేశ స్వతంత్రానికి ముందు నుండి దట్టమైన అడవి ప్రాంతంలో జీవనం కొనసాగిస్తూ... ప్రస్తుత పరిస్థితులలో ఎంతో వెనుకబడి అక్షరాస్యత, ఆర్థిక అసమానతలకులోనై విలువైన భూములను సైతం కోల్పోయి. అనాదిగా జీవనం కొనసాగిస్తున్న వర్షపు నీటి ద్వారానే పంటలను తీస్తున్న, అసలైన ఆదివాసి సమాజం ఎంతో వెనకబడి హింసకు గురవుతుందని, రాజకీయ రంగంలో కూడా వెనకంజలో ఉందని, పూర్వం నైజాముల తో, కాకతీయలతో, బ్రిటిష్ ల తో ఎంతో పోరాటాన్ని కొనసాగించి, ఈ ప్రాంతాన్ని పాలించిన ఘనత ఆదివాసి ప్రజలకుందని, ప్రస్తుత స్వతంత్రం తర్వాత రాజకీయ పరిణామంలో, ఈ ప్రాంతానికి ఎంతో అన్యాయం జరిగిందని, రాజకీయ పదవులు రాకుంటా అగ్రవర్ణాలు కుట్రలు చేశారు. అదేతీరు ఈ దాపాలు దేశంలో జరుగుతున్న నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా, గూడూరు, కొత్తగూడ, గంగారం, బయ్యారం నాలుగు మండలాల్లోని గణనీయంగా ఉన్న, ఎస్టీ ఆదివాసీలజనాభా 150000 ఉంటుందని, దీన్ని పరిగణలోకి తీసుకొని గూడూరును ఆదివాసీల నియోజకవర్గం గా ఏర్పాటు చేయాలని, ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగే



నాగేశ్వర రావు దొర డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి సిద్దబోయిన సంజీవ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లి సారయ్య, జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగ రావు, ఉపాధ్యక్షుడు పడిగే మంగయ్య దొర, తాటి సునీల్, మండల అధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడు సంపత్ కుమార్, కొట్టేం వజ్జయ్య దొర, తదితరులు పాల్గొన్నారు.

# వినికిడి లోపంతో ఉన్న బాలికకు శస్త్ర చికిత్స చేసిన యశోద హాస్పిటల్ వైద్యులు

**-యశోద డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపిన కల్వకుర్తి వాసులు**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఏప్రిల్ 17

చిన్న పిల్లల్లో వినికిడి లోపం సమయానికి గుర్తించకపోతే మాటల అభివృద్ధి, చదువు, సామాజిక ప్రవర్తనపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మైక్రోటియా వంటి పరిస్థితుల్లో బయటి చెవి సరిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల వినికిడి కోల్పోయే ప్రమాదం ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో, కల్వకుర్తికి చెందిన 8 ఏళ్ల బాలికకు మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డా. రఘు కుమార్ ఎస్. హెచ్ ఆధ్వర్యంలోని వైద్య బృందం అత్యాధునిక బోన్ కన్డక్షన్ హియరింగ్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. కుడి చెవిలో మైక్రోటియా కారణంగా వినికిడి లోపంతో బాధపడుతున్న బాలికకు ఈ శస్త్రచికిత్స ద్వారా వినికిడి పునరుద్ధరణకు మార్గం సుగమమైంది. గుండె ఆపకుండా చేసే బైపాస్‌ల తరహాలోనే, ఈ మినిమల్లీ ఇన్వేసివ్ విధానంలో శబ్ద తరంగాలను నేరుగా అంతర్గత చెవికి చేరేలా చేసి, బయటి చెవి లోపాన్ని అధిగమించేలా వైద్యులు చికిత్స అందించారు. శస్త్రచికిత్స అనంతరం బాలికను ఐసీయూ పర్యవేక్షణలో ఉంచి, దశలవారీగా కోలుకునేలా చేశారు. కొద్ది రోజుల్లోనే బాలిక ఆరోగ్యం మెరుగుపడి స్థిర స్థితికి చేరుకుంది. ఎటువంటి సమస్యలు లేకుండా డిశ్చార్జ్ చేయగా, ఫాలోఅప్ కోసం సూచనలు ఇచ్చారు. సమయానికి చికిత్స, ఆధునిక సాంకేతికత, నిపుణుల సమన్వయం వల్ల ఇలాంటి పిల్లల వినికిడి సమస్యలను సమర్థవంతంగా



పరిష్కరించవచ్చని యశోదా ఆసుపత్రి వైద్యబృందం తెలిపింది. క్లిష్టతరమైన ఇ.ఎన్.టి వ్యాధుల చికిత్సలో తమ ఆసుపత్రి అత్యాధునిక సదుపాయాలతో ముందంజలో ఉందని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. వినికిడి లోపం ఉంటే చికిత్స కోసం సంప్రదించాల్సిందిగా కోరారు.

# తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడిగా మహమ్మద్ ఘాజి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17,



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాలకు పాలకమండలి సభ్యులను నియమించింది. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా డిచ్పల్లిలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యునిగా కామారెడ్డి పట్టణానికి చెందిన మహమ్మద్ ఘాజిని నియమిస్తూ గవర్నర్ మీదుగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఘాజి మాట్లాడుతూతనపై నమ్మకంతో ఈసీ మెంబర్ గా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉండటం గర్వకారణమని, విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అన్ని రంగాలలో కృషి చేస్తూ, యూనివర్సిటీని ఉన్నత స్థానంలో నిలిపేందుకు అధికారులతో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు. కాగా ఇటీవలే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఘాజి నియామకమయ్యారు.

# తాడ్వాయి--ఉగ్రవాయి ప్రమాద స్థలాల సందర్శించిన అధికారులు

కామారెడ్డి, ఏప్రిల్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న తాడ్వాయి మరియు ఉగ్రవాయి ప్రాంతాల్లో ప్రమాదాల కారణాలపై జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో Arrive - Alive కార్యక్రమం లో భాగంగా సమగ్ర విశ్లేషణ నిర్వహించారు. రోడ్డు భద్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రమాదాలకు దారితీసే అంశాలను గుర్తించి, వాటి నివారణకు అవసరమైన చర్యలపై అధికారులు చర్చించారు. ముఖ్యంగా రహదారి పరిస్థితులు, హెచ్చరిక సూచికల ఏర్పాటు, వేగ నియంత్రణ చర్యలు, మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్, సదాశివనగర్ సీఐ సంతోష్, ఆర్ & బీ ఈఈ మోహన్ తదితర రవాణా, పోలీస్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ప్రమాదాల నివారణకు శాఖల సమన్వయంతో తగిన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

# డీ లిమిటేషన్ వల్ల బీసీలకు ఎలాంటి ప్రయోజనం లేదు

**-దేశవ్యాప్తంగా బీసీ కులగణన పూర్తి చేసి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని**
**-న్యూ ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో నిరసన వ్యక్తం చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 17:(తెలంగాణ పత్రిక):-

బీసీ ప్రధాని అయి ఉండి బీసీలకే మోడీ మోసం చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. డీ లిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ న్యూ ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో నిరసన వ్యక్తం చేశారు. డీ లిమిటేషన్ బిల్లుతో బీసీలకు ఏమి ప్రయోజనం అని బీసీ కులగణన, బీసీ బిల్లు పెట్టకుండా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఎలా పెరుగుతుందని అన్నారు. ఇప్పటికే చట్ట సభలు పార్లమెంట్, అసెంబ్లీ అగ్రకులాలకు చుట్టాలుగా తయారు అయ్యాయని ఈ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు మహిళా రిజర్వేషన్ బిల్లుతో మళ్లీ అగ్రకులాలే చట్టసభలకు పోతారు బీసీ బిల్లు పెట్టి బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తేనే ప్రయోజనం ఉంటుందని బిసి ప్రధాని నరేంద్ర మోడీ ఉన్న బీసీలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ గౌడ్, కనకాల శ్యామ్, కుర్మా గణేష్ చారి, క్రాంతి కుమార్, మణి, మనజరి కవిత, స్వర్ణ, గౌతమి, అంజమ్మ, కౌల్ జగన్నాథం,



సంధ్యారాణి, హరి తిలక్ సింగు, పాల్గొన్నారు..

# బీజేపీపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర విమర్శలు

వరంగల్ 17 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక):-

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చడం దుర్మార్గమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ మంత్రులు వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే పరిణామాలకు వారు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపుతోందని విమర్శించారు. ఇది ఒక కుట్రగా ఇప్పుడు ప్రజలకు బహిర్గతమవుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు. కుల, మతాల పేరుతో రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. బండి సంజయ్ కుమార్, కిషన్ రెడ్డి తెలంగాణకు ప్రయోజనం చేకూర్చలేదని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం వారు గట్టిగా మాట్లాడలేదని విమర్శించారు. తెలంగాణ చెల్లిస్తున్న పన్నుల్లో తక్కువ భాగమే తిరిగి వస్తోందని, సమానత్వంతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకే అరైవ్--అలైవ్: ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ పత్రిక/దమ్మపేట ఏప్రిల్ 17

దమ్మపేట మండల కేంద్రంలో గల వినాయక ఫంక్షన్ హాల్ లో శు క్రవారం రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ అంకిత్, ఎస్.పి రోహిత్ రాజు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రమాదాలకు ముఖ్య కారణాలు అతివేగం, మత్తు పదార్థాలు సేవించి వాహనం నడపడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం, అవగాహన లేకపోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యధిక ప్రమాదాలు జరుగుతున్న జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 11 వ స్థానంలో ఉంది అనేది ఆందోళన కల్గిస్తుంది. పంచాయతీ, పోలీస్, రవాణా, హెల్త్ పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సతీష్, సి.ఐ నాగరాజు, ఎస్.ఐ సాయి కిషోర్ రెడ్డి, తహసీల్దార్ రాం నరేష్ యాదవ్, ఎం.పి.డి.వో రవీందర్ రెడ్డి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత కుమార్, ఎం.ఇ.ఓ జగపతి, ఎ.ఎం.సి చైర్మన్ వాసం రాణి, కక్కిరాల రమేష్, పగడాల రాంబాబు, వాసం శ్రీను, సొంగా ఏసుమణి, దేవయ్య, దారా మల్లిఖార్జునరావు, కాకా రమేష్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సందర్శన

భిక్కనూరు ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



తెలంగాణ ముదిరాజ్ మహాసభ కామరెడ్డి జిల్లా అధ్యక్షులు న్యాయవాది గజ్జె బిక్షపతి ముదిరాజ్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ గారిని వారి చాంబర్లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం బండ ప్రకాష్ ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభను, శాసనమండలిని సందర్శించారు సభలు జరిగే విధానం రాష్ట్రముఖ్యమంత్రి, మండలి చైర్మన్ ల పనితీరును వివరించారు, ఈ క్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ వివిధ జిల్లాల అధ్యక్షులతో పాటు,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు న్యాయవాది గజ్జె బిక్షపతి ముదిరాజ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు యమధర్మ, నల్గొండ జిల్లా అధ్యక్షులు వెలుగు రవి,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పెరుమళ్ళ హనుమంతు వారితోపాటు 33 జిల్లాల కార్యదర్శి లు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధుల పనితీరు శాసన ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవడానికి మంచి అవకాశం అని పాల్గొన్నవారు ఈసందర్భంగా తెలిపారు.

## ఆర్టీసీ సిబ్బందికి రోడ్డు భద్రత పై అవగాహన

కామారెడ్డి, ఏప్రిల్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా అర్రైవ్ - అలైవ్ కార్యక్రమం బాన్సువాడ బస్ స్టేషన్ లో జరిగినది. డి టి ఓ శ్రీనివాస్ ఆదేశాల మేరకు విచ్చేసిన సహాయక మోటార్ వెహికల్స్ తనిఖీ అధికారులు రజినీ భాయి, ఉదయ్ కుమార్ రోడ్డు భద్రత, ప్రమాదాలపై అవగాహన పై మాట్లాడారు. భద్రతా ప్రమాణాలు పాటించాలి అని, ట్రాఫిక్ రూల్స్ కి లోబడి రహదారి ని ఉపయోగించి సురక్షితంగా గమ్యానికి చేరాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో లో ఆర్టీసీ సిబ్బంది , ప్రయాణీకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చండూరులో సిపిఆర్ పై అవగాహన

చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17



చండూరులో రోడ్ సేఫ్టీ లో భాగంగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేయడానికి అందుబాటులో ఉన్న వ్యక్తులు గాయపడిన వారికి సి పి ఆర్ ఎలా చేయాలి 108 వాహనం వచ్చేంతవరకు చేయవలసిన ప్రథమ చికిత్స గురించి చండూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ రాజు, సహాయంతో ప్రజలకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో చండూరు ఎస్ఐ శివ కుమార్, చండూరు పి హెచ్ సి డాక్టర్ రాజు 108 సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం



దేవరుప్పుల, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక):

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల గెజిటెడ్ అధికారుల ,కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యల సాధనకై దేవరుప్పుల తహసిల్దార్ అష్ఫాక్ అహ్మద్ కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎంపీఓ వెంకటేష్, సూపరింటెండెంట్ పుష్పలత, గ్రామ కార్యదర్శులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు శ్రీనివాసచారి, లాల్మ నాయక్ సత్తయ్య, శ్రీనివాస్, సోమరాజు, మదన్ మోహన్ రెడ్డి, జ్యోతి ఖాజా, శివప్రసాద్, నర్సిహ్మ నాయక్, వెంకటేష్, ఆంజనేయులు, రాజు, నవీన్, తదితరులతో పాటు నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.ం

## ఉత్తమ కానిస్టేబుల్ మమత కు అవార్డు ప్రధానం చేసిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి



కరీంనగర్ /వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక).

కరీంనగర్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచన సిబ్బందికి అవార్డులు ప్రధానం చేస్తూ, వీణవంక పోలీస్ స్టేషన్లో మహిళా పోలీస్ కానిస్టేబుల్ విధులు నిర్వర్తిస్తున్న జి మమతను ఉత్తమ మహిళ కానిస్టేబుల్ గా ఎంపిక చేసి, శుక్రవారం రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం చేతుల మీదుగా అవార్డును అందజేశారు. వీణవంక పోలీస్ స్టేషన్ అవుల తిరుపతి, తోటి మహిళా కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.ం

## పిఆర్‌సి వెంటనే అమలు. పెండింగ్ డి ఏ చెల్లించాలని డిమాండ్

-టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్



కామారెడ్డి, ఏప్రిల్ 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని టీజీజేఏసీ , రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గాంధారి ఉన్నత పాఠశాల లో పి ఆర్ సి వెంటనే అమలు, పెండింగ్ డిఏ బిల్లులు వెంటనే చెల్లించాలని మరియు ఉద్యోగులు సమస్యలు అన్నింటినీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపినారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు టీపీటీఫ్ మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టుకు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా విఠల్ రావు నియామకం

కామారెడ్డి, ఏప్రిల్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




అడ్వకేట్ పి. విఠల్ రావు కామారెడ్డి జిల్లా కోర్టుకు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు.లీగల్ సర్వీసెస్ అథారిటీ పరిధిలో ఆయన ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం రక్షణ సేవలను అందించనున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘ సభ్యులు, సహచరులు మరియు శ్రేయోభిలాషులు అడ్వకేట్ పి. విఠల్ రావు కి అభినందనలు తెలియజేస్తూ, ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 10 హెచ్‌పి లోపు మరమగ్గాలకు ఉచిత విద్యుత్ అందించాలని వినతి

-ముఖ్యమంత్రి, మంత్రులు పొన్నం, తుమ్మల సహా ఉన్నతాధికారులకు 'మ్యాక్స్' సంఘాల మొర..

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఏప్రిల్ 17

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్ లూమ్ మ్యాక్స్ సంఘాల సభ్యులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంపై జిల్లా పవర్ లూమ్ మ్యాక్స్ సంఘాల సంక్షేమ సంఘం నాయకులు గళమెత్తారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ERC) చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు టెక్స్టైల్ కమిషనర్లను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు చిమ్మని ప్రకాష్, ప్రధాన కార్యదర్శి భీమని రామచంద్రం మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ మున్సిపల్ పరిధిలోని వేలాది మంది నేత కార్మికుల జీవితాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో కార్మికుడు 4 నుండి 8 మరమగ్గాలను నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర ధరలు మరియు భారీగా వస్తున్న కరెంటు బిల్లుల భారంతో కార్మికుల గొంతుకు ఉరితాళ్లు పడుతున్నాయని వారు పేర్కొన్నారు. గతంలో జరిగిన ఆత్మహత్యల వంటి చేదు సంఘటనలు పునరావృతం కాకముందే ప్రభుత్వం స్పందించాలని కోరారు. వ్యవసాయం లాగే చేనేత వృత్తి కూడా పూర్తిగా విద్యుత్‌పైనే ఆధారపడి ఉన్నందున, 10 HP లోపు విద్యుత్ వినియోగం చేసే చిన్న మ్యాక్స్ సంఘాల సభ్యులకు 100 శాతం ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అందుతున్న 50 శాతం సబ్సిడీ ఏమాత్రం సరిపోవడం లేదని, దీనిని పూర్తి ఉచితంగా మార్చి నేతన్నల ఇళ్లలో వెలుగులు నింపాలని కోరారు. బడా



వ్యాపారవేత్తల పోటీని తట్టుకోలేక చిన్న ఆసాములు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని నేతన్నల ఉపాధిని కాపాడాలని విన్నవించారు. తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి, 10 హెచ్‌పి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రకటించాలని, తద్వారా వేలాది నేతన్నల కుటుంబాలను ఆత్మహత్యల నుండి కాపాడాలని వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# మాలల జనాభా తగ్గింపు కుట్రా? గణాంకాల్లో మోసం బహిర్గతం చేయాలి

-కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై కుట్ర

-మాలలపై కుట్ర తోనే ఎస్సీ వర్గీకరణ చేసిన రేవంత్ రెడ్డి

-ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ లో ఉన్న మాల మంత్రులు బయటికి రావాలి

-మాలమహానాడు జిల్లా ఇంచార్జి దామాల సత్యం

ఖమ్మం తెలంగాణపత్రిక ప్రతినిధిఏప్రిల్ 17

తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభాపై ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలపై మాలమహానాడు నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాలమహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి దామాల సత్యం మాట్లాడుతూ, 2011 జనగణన ప్రకారం మాలల జనాభా సుమారు 15 లక్షలు ఉండగా, తాజా లెక్కల్లో 14 లక్షలుగా తగ్గించడం అనుమానాస్పదమని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో మాలల జనాభా 55,70,244గా నమోదు కాగా, ఇప్పుడు తెలంగాణలో జనాభా తక్కువగా చూపించడం వెనుక అసలు కారణాలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇతర కులాల జనాభాలో మార్పులు లేకపోయినా, మాలల జనాభానే తగ్గించడం అనేది పక్కా కుట్రగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అంశంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సత్యం ఆరోపించారు. మాలల హక్కులు, ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసేలా ఉద్దేశపూర్వకంగా జనాభాను తగ్గించి చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిజమైన గణాంకాలను బయటపెట్టాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మాలలతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే



ప్రభుత్వ కార్యాలయాల ముట్టడులు, భారీ నిరసనలు చేపడతామని స్పష్టం చేశారు. మాలల జనాభా అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, లెక్కల్లో పారదర్శకత పాటించాలని దామాల సత్యం డిమాండ్ చేశారు.

# ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాలి- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి









-ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ద్వారా పఠనంలో గణనీయమైన పురోగతి

-ఉపాధ్యాయుల కృషి ఫలితం 29 వేల మంది విద్యార్థులకు పఠన నైపుణ్యాలు

-ఇండిపెండెన్స్ డే నాటికి వంద శాతం లక్ష్యం సాధించాలి

-చదవడం, అర్థం చేసుకోవడం, ప్రవాహంగా మాట్లాడడం కీలకం

-ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

తెలంగాణ పత్రిక ప్రతినిధిఏప్రిల్ 17

ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముదిగొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మమేకమై వారి పఠన నైపుణ్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్కిట్లు ప్రదర్శించడం, కథలు చదవడం, ఆత్మ విశ్వాసంతో పఠనం చేయడం వంటి కార్యక్రమాలు చూసి తాను ఎంతో ఆనందానికి లోనయ్యానని కలెక్టర్ తెలిపారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్రమం ప్రారంభించిన ఉద్దేశ్యం నెరవేరుతోందని, సాధించిన పురోగతిపై సంతోషం వ్యక్తం చేశారు.చదవడం ఒక అత్యంత ముఖ్యమైన నైపుణ్యమని, చదవగలిగితే రాయడం, మాట్లాడడం సులభమవుతాయని అన్నారు. చదవలేని పిల్లలకు ఆత్మవిశ్వాసం తగ్గిపోతుందని, ఈ సమస్యను ప్రారంభ దశలోనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 29 వేల మంది విద్యార్థులు పఠన నైపుణ్యాలు సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని స్వంతంగా స్వీకరించి విజయవంతం చేయడం అభినందనీయమని, ప్రతి ఉపాధ్యాయునికి తన అభినందనలు తెలియజేశారు. ప్రారంభంలో కేవలం 12-13 శాతం మంది విద్యార్థులు మాత్రమే వాక్యాలు చదవగలిగితే, ప్రస్తుతం అది 84 శాతానికి పెరగడం ఉపాధ్యాయుల కృషి ఫలితమని తెలిపారు. మిగిలిన 16 శాతం మంది విద్యార్థులు కూడా పఠన నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి రోజూ ఒక గంట సమయం కేటాయిస్తూ పఠన నైపుణ్యాల పెంపుకు ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి మరింత ఉత్సాహంతో కార్యక్రమాన్ని కొనసాగించి, ఇండిపెండెన్స్ డే నాటికి 100 శాతం పఠన నైపుణ్యాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. వాక్యాలు చదవడమే కాకుండా, ప్రవాహంగా చదవడం, అర్థం చేసుకోవడం కూడా సమానంగా ముఖ్యమని అన్నారు. 3వ తరగతికి నిమిషానికి 30 పదాలు, 4వ తరగతికి 40 పదాలు, 5వ తరగతికి 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదివిన విషయాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేకంగా రూపొందించిన టిఎల్ఎం (Teaching Learning Material) చాలా ఉపయోగకరంగా ఉందని, ముదిగొండలో నిర్వహించిన టిఎల్ఎం మేళా, పోటీలు ప్రశంసనీయమని తెలిపారు. బడి బాట కార్యక్రమంలో "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" వీడియోలను ప్రదర్శించి, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం కలెక్టర్‌గా తనకు అత్యంత సంతృప్తి ఇచ్చిందని, ఒకసారి పిల్లలు చదవడం ప్రారంభిస్తే వారికి ఇక ఎలాంటి అడ్డంకి ఉండదని తెలిపారు.ఆనతరం ప్రతిభ కనబడిన విద్యార్థులకు బహుమతులు, మెమెంటో, ప్రశంస ప్రతాలను కలెక్టర్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143